ఈనాడు అనంతపురం

సోమవారం 21 ఆగస్టు 2017 | 16 పేజీలు



వైద్యులు దైవానికి ప్రతిరూపమని పలువురు వక్తలు పేర్కొన్నారు. పుట్టపర్తిలోని ప్రశాంతినిలయంలో రెండురోజులపాటు జరిగిన సత్యసాయి జాతీయ వైద్య సమ్మేళనం ఆదివారం ముగిసింది. ఈ సదస్సులో సత్యసాయి ఉచిత వైద్యసేవల విస్తృతి, కార్యాచరణపై వైద్య బృందానికి దిశానిర్దేశం చేశారు.

- వివరాలు 16లో..

ఎండిన డొక్కలు.. నిండక చిక్కులు

- సాగు కలిసిరాక చిన్నబోతున్న పల్లెలు
- ఉపాధి కోసం పల్లె జనం పట్నందారి

పచ్చని పంట పొలాలు... పక్షుల కిలకిలరావాలు.. చెంగున ఎగిరే లేగదూడలు... అన్నింటినీ మించి, ఆప్యాయతలను పంచే మంచి మనసున్న మనుషులు ... ఇవన్నీ కలబోసుకొన్న పల్లెటూళ్లు ఇప్పుడు మారిపోతున్నాయి. ఆ అందాలు... ఆనందాలు దూరమవుతూ... రోజురోజుకు పల్లె చిన్నబోతోంది. రూ.లక్షల పెట్టుబడితో సాగుచేసిన వేరుసెనగపంట చేతికందని పరిస్థితి. ప్రకృతి ప్రకోపానికి చెరువులు ఉనికి లేకుండా పోతున్నాయి. భూగర్భ జలాలు అడుగంటడంతో బోర్లన్నీ ఒట్టిపోతున్నాయి. దశాబ్దకాలం కిందట పల్లెల్లో ఎక్కడచూసినా కనుచూపుమేరలో కనిపించే పంటపొలాలు నేడు మచ్చుకైనా కనిపించడంలేదు. వేలకువేలు అప్పులతో బోర్లు తవ్వించినా నీటి చెమ్మ కూడా లభించని దుస్థితి. దీంతో అన్నదాత చేసే ప్రయత్నానికి ఫలితం లేకుండా పోతుండటంతో కుంగిపోతున్నారు. ఒకప్పుడు పది మందికి అన్నం పెట్టిన అన్నదాత నేడు అన్నమో రామచంద్రా అంటూ పట్నంబాట పడుతున్నారు.

- న్యూస్‌టుడే, చెన్నేకొత్తపల్లి





ఈ మహిళ పేరు చెన్నమ్మ. దామాజిపల్లి స్వగ్రామం. ఇద్దరు కుమారులు. స్థానికంగా పనుల్లేక బెంగళూరు ఒకరు, అనంతపురానికి మరొకరు వలసవెళ్లారు. ఇటీవల భర్త మృతిచెందడంతో ఒంటరిగా మిగిలింది. చిన్నారులతో కాలక్షేపం చేయాల్సిన వయసులో అందరికీ దూరమై ఒంటరిగా మిగలాల్సి వచ్చిందని ఆవేదన చెందుతోంది. వలసవెళ్లిన చోటా కుమారులు ఇబ్బందులు పడుతున్నారని కన్నీటి పర్యంతం అయింది. గ్రామంలో చాలామంది యువకులు పనుల కోసం బెంగళూరు, ఇతర ప్రాంతాలకు వలస వెళ్లారని, స్థానికంగా పనులులభిస్తే పరాయి ప్రాంతానికి ఉపాధి కోసం వెళ్లాల్సిన అవసరమేముంటుందని ఆవేదన వ్యక్తం చేస్తోంది. నెలనెలా కుమారులు పంపించే నగదుతోపాటు ప్రభుత్వం అందించే పింఛనుతో జీవనం గడుపుతోంది.

జిల్లాలో ఏటా వర్షాభావ పరిస్థితులు తీవ్రరూపం దాలుస్తున్నాయి. దీంతో పొలాలన్నీ బీళ్లుగా మారుతున్నాయి. వర్షాభావ పరిస్థితులతో చెరువుల్లోకి చుక్కనీరు చేరకపోవడంతో ఆయకట్టు భూములన్నీ ముళ్లపొదలతో నిండిపోతున్నాయి. ఐదేళ్లలో ఒక్కసారికూడా జిల్లాలో సాధారణ వర్షపాతం నమోదుకాలేదు. ఈ ఏడాది మే నుంచి ఆగస్టు వరకు సాధారణ వర్షపాతం 196.1కాగా ఇప్పటి

మిగతా 7లో



ఉపాధి కోసం వలస వెళ్తున్న ప్రజలు

అన్నదాతకు ఊరట!

- ఉచితంగా 5 హెచ్‌పీ మోటార్లు
- జిల్లా కోటా 2218

లక్ష్మీనగర్(అనంతపురం), న్యూస్‌టుడే: జిల్లా రైతులకు ఊరట కలగనుంది. ప్రతిసారి పొలానికి వెళ్లి పంపుసెట్‌ను ఆన్‌చేసి తిరిగి ఆఫ్ చేసేవరకూ అక్కడే ఉండాల్సిన పరిస్థితి నుంచి ఉపశమనం కలగనుంది. విద్యుత్తు వృథాను నివారించి రైతులకు నాణ్యమైన సరఫరా అందించేందుకు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. రైతులు పొలాల్లో ఉన్న పంపుసెట్లు నాణ్యంగా లేవని ఇప్పటికే గుర్తించింది. ఇక్కడ నాణ్యమైన ఐదు హెచ్‌పీ సామర్థ్యంగల సీఆర్‌ఐ కంపెనీ ఐదు నక్షత్రాల పంపుసెట్లును ఉచితంగా రైతులకు అందించాలని విద్యుత్తు మండలి నిర్ణయించింది. పంపుసెట్

మిగతా 7లో

★ కమ్మనైన పిలుపు వినాలని ఆశ..
ఆ అమ్మకు నిరాశే ఎదురైంది.
భర్తకు బహుమతి ఇవ్వాలని కల..
ఆ కల నెరవేరనే లేదు.

★ బిడ్డను కళ్లారా చూసుకోవాలనుకుంది..
ఆ తల్లికి కన్నీళ్లే మిగిలాయి.
అమ్మానాన్న అనే పిలుపు దూరమైంది..
అందరి ఆర్తనాదాలే చేరువయ్యాయి.

★ ఆసుపత్రిలో ప్రసవాలంటూ ప్రకటనలు..
పురిటి నొప్పులతో మెట్లెక్కితే చీవాట్లే..
కాన్పుచేయాలంటూ కాళ్లావేళ్లా పడినా..
కనికరం చూపక మిగిలింది చీదరింపులే.

★ చికిత్స కోరి చేరితే నరకమే..
కనికరించరు.. పలకరించరు..
నిర్లక్ష్య రోగానికి మాత్రలు కావాలి..
ఉన్నతాధికారులు కళ్లు తెరవాలి.

నిర్లక్ష్య చికిత్స.. అమ్మకు శిక్ష!

- కడుపులోనే పసికందు మృతి
- ఆరుబయటే ఓ మహిళ ప్రసవం
- పట్టించుకోని వైద్య సిబ్బంది
- సర్వజన ఆస్పత్రిలో దయనీయం

అనంతపురం(వైద్యం), న్యూస్‌టుడే: అనంతపురంలోని సర్వజనాసుపత్రి ప్రసూతి విభాగంలో నిర్లక్ష్యం పాతుకుపోయింది. తరచూ ఏదొక వివాద ఘటన చోటు చేసుకుంటున్నా.. ఇక్కడి వైద్యులు, నర్సుల్లో చలనం లేదు. తల్లీబిడ్డలు మృత్యువాత పడుతున్నా కనికరం చూపడం లేదు. ఆస్పత్రి అధికారులు సైతం తగిన రీతిలో స్పందించక పోవడంతో సుఖంగా పురుడు పోసుకోవడానికి వచ్చే గర్భిణులు, బాలింతల ప్రాణాలకే ముప్పు వాటిల్లితోంది. సర్వజనాసుపత్రి ప్రసూతి విభాగంలో వైద్య సేవలు మెరుగ్గా.. నాణ్యతగా ఉన్నాయన్న భావన ఇప్పుడిప్పుడే

మిగతా 7లో



పురిటి నొప్పులు వస్తున్నాయని చెప్పినా కనికరించలేదు. ఉమ్మనీరు వెళ్లిపోతోందని బతిమాలినా పెడచెవిన పెట్టారు. నాలుగు గంటలు నరకం చూశా. అయినా నర్సులు, వైద్యులు ఎవరూ కన్నెత్తి చూడలేదు. నా భర్త గట్టిగా అడిగితే పురుడు పోశారు. తీరా బిడ్డ చనిపోయిందంటూ చల్లగా చెప్పారు. వైద్య సిబ్బందే నా బిడ్డను పొట్టన పెట్టుకున్నారు. నొప్పులు వచ్చినప్పుడో.. ఉమ్మనీరు పోతుందని చెప్పినప్పుడే స్పందించి ఉంటే నా బిడ్డ బతికేవాడు. - బాలింత జయలక్ష్మి

మొత్తం సిబ్బంది : 2579

విద్యాశాఖ విభాగం: 570

కస్తూరిబా విద్యాలయాలు : 1364

భవిత కేంద్రాలు : 210

పార్ట్‌టైమ్ బోధకులు : 412

ఇంజనీరింగ్ విభాగం : 23

చిరుద్యోగుల ఇంట చిరునవ్వులు

● ఎస్ఎస్ఏ సిబ్బందికి వేతనం పెంపు ● కనీస వేతనం రూ.12 వేలుగా ఉత్తర్వులు



కస్తూరిబాల్లో బోధిస్తున్న సీఆర్‌టీ

పెంచిన వేతనాలు ఇలా: రూ.వేలల్లో

విభాగం	పెరిగిన వేతనం రూ.ల్లో
ఐఈఆర్‌టీఎస్	17,500
ఎంఐఎస్ కోఆర్డినేటర్	15,000
డేటా ఎంట్రీ ఆపరేటర్స్	15,000
సీఈఆర్‌పీలు	15,000
మండల స్థాయి అకౌంటెంట్లు	15,000
పార్ట్‌టైమ్ ఇన్‌స్ట్రక్టర్లు	15,000
డీయల్ఎంటీస్	17,500
మండల స్థాయి మెసెంజర్లు	12,000
కస్తూరిబాల్లో	
ఎస్‌వోలు	25,000
సీఆర్‌టీలు	19,000
అకౌంటెంట్లు	15,000
కుక్‌లు	12,000
సహాయకులు	12,000
స్వీపర్లు	12,000
పార్ట్‌టైమ్ ఇన్‌స్ట్రక్టర్(కంప్యూటర్)	12,000
పార్ట్‌టైమ్ „ (ఒకేషనల్)	12,000
ఉర్దూ టీచరు	19,000
ఏఎన్ఎంలు	15,000
కాపాలాదారులు	12,000
పీఈటీలు	12,000

పుట్టపర్తిగ్రామీణం,న్యూస్‌టుడే: ప్రభుత్వం వేతనాలు పెంచడంతో చిరుద్యోగుల ఇంట ఆనందం వెల్లివిరుస్తోంది. అరకొర వేతనాలతో కుటుంబాలను నెట్టుకొస్తున్న వేతన జీవులు సంబర పడిపోతున్నారు. సర్వ శిక్షా అభియాన్‌లో వివిధ భాగాల కింద పనిచేస్తున్న సిబ్బందికి వేతనాలు పెంచుతూ ప్రభుత్వం గురువారం ఉత్తర్వులు జారీ చేయడంతో హర్షం వ్యక్తం చేస్తున్నారు. గత కొన్నేళ్లుగా నెలకు రూ.ఐదారు వేలతో భారంగా జీవనం సాగించాల్సి వచ్చేది. ఆ వేతనం నెలనెలా అందక అప్పులుచేసి నెట్టుకొస్తున్న పరిస్థితి. సిబ్బంది వెతలను, ఇబ్బందులను పరిగణలోకి తీసుకున్న ప్రభుత్వం వేతనాలు పెంచుతూ ఉత్తర్వులు వెలువరించడం జిల్లాలో వేలాది మందికి ఊరట కలగనుంది. సర్వశిక్షా అభియాన్‌లో వివిధ విభాగాల కింద పని చేసే సిబ్బందికి కనీస వేతనం కింద రూ.12 వేలు తక్కువ కాకుండా ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఆమేరకు రాష్ట్ర ప్రాజెక్టు కార్యాలయం నుంచి ఉత్తర్వులు వెలువడ్డాయి.

జిల్లాలో 2579 మందికి వర్తింపు : జిల్లాలో 2579 మందికి పెంచిన వేతనం వర్తించనుంది. జిల్లాలో వివిధ విభాగాల కింద 2579 మంది దాకా ఉన్నారు. విద్యావిభాగంలో 570 మంది, భవిత కేంద్రాల్లో 210, కస్తూరీబా విద్యాలయాల్లో 1364 మంది, పార్ట్‌టైమ్ బోధకులు 412 మంది, సైట్ ఇంజనీర్లు 23 మంది ఉన్నారు. సీఆర్‌పీలు 357, ఐఈఆర్టీలు 115, ఎంఐఎస్ కోఆర్డినేటర్లు, డేటా ఎంట్రీ ఆపరేటర్లు, అకౌంటెంట్లు, వంట మనుషులు, కాపాలాదారులు, మదర్సాల్లో వలంటీర్లు ఇలా అందరూ కలిసి 2579 మంది సేవలు అందిస్తున్నారు. వీరందరికీ ప్రభుత్వం వేతనం పెంచుతూ ఉత్తర్వులు జారీ చేసింది. అన్ని విభాగాల వారికి జీతాలు రూ.5 వేలు తక్కువ కాకుండా పెంచింది. ఇటీవల వరకు తాత్కాలిక శిక్షకులకు పాఠశాలల్లో రూ.6వేలు, కస్తూరిబాల్లో రూ.5 వేలు చెల్లించేవారు. వీరికి కూడా నెలకు రూ.12 వేలగా చేశారు. కస్తూరిబాల్లో ప్రత్యేకాధికారులకు రూ.20 వేలు ఇచ్చేవారు ప్రస్తుతం రూ.25వేలకు పెంచారు. ఇలా అన్ని విభాగాల్లోనూ వేతనాలు పెంచారు. కనీస వేతనం రూ.12 వేలగా నిర్ణయించారు. మండల స్థాయి సిబ్బంది 8 విభాగాల్లో ఉన్నారు. కస్తూరిబా సిబ్బంది 13 విభాగాల్లో పనిచేస్తున్నారు.

డీఈవోఎస్‌ల్లో అసంతృప్తి

ప్రభుత్వం వేతనాలు పెంచడాన్ని సిబ్బంది స్వాగతిస్తున్నారు. అయితే డేటా ఎంట్రీ ఆపరేటర్లలో అసంతృప్తి నెలకొంది. గత కొన్నేళ్లుగా సేవలు అందిస్తున్నాం. వేతనాల పెంపులో తాజాగా చేరిన వారితో సమానంగా వేతనం పెంచారని వాపోతున్నారు. తాము చేస్తున్న శ్రమను గుర్తించలేదని ఆందోళన చెందుతున్నారు. పీఏపీ మేరకు డీఈవోఎస్‌లకు రూ.23,500లు ఇవ్వాల్సి ఉందని అభిప్రాయపడుతున్నారు. ఎస్ఎస్ఏలో పనిచేస్తున్న సైట్ ఇంజనీర్లకు వేతనం పెంచుతున్నట్లు ఉత్తర్వుల్లో పొందుపరచలేదని ఎస్ఎస్ఏ జిల్లా ప్రణాళిక సమన్వయకర్త గోపాల్‌నాయక్ తెలిపారు.



భవిత కేంద్రంలో ఐఈఆర్‌టీలు

యువ ఆలోచనలకు రూపం

● ఆవిష్కరణలకు వేదిక ● నేడు ఎంపికలు

ఎస్.కె.విశ్వవిద్యాలయం, న్యూస్‌టుడే:

యువత కొత్త ఆలోచనలకు ఊతం అందుతోంది. సమాజం గురించి ఏతరహా ఆలోచన ఉన్నా వాటిని కార్యరూపం చేసుకునేందుకు మార్గం ఏర్పడుతోంది. విద్యార్థి దశలోనే మొలకెత్తిన ఆలోచనలు మొగ్గలోనే ఆగిపోకూడదన్న ఉద్దేశంతో ఆంధ్రప్రదేశ్ ఆవిష్కరణల కేంద్రం ఆధ్వర్యంలో వినూత్న విధానానికి శ్రీకారం చుట్టారు. జిల్లాలోని యువతను ప్రోత్సహిస్తున్నారు. సమాజం ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి, సాంకేతిక పరిజ్ఞానం సంబంధించి యువతలో ఆలోచనలు ఉంటాయి. ఆ ఆలోచనలు మరుగున పడకుండా సమాజం చెంతకు చేర్చాలన్నదే ప్రభుత్వ ఉద్దేశం. ఏతరహా ఆలోచన ఉన్నా.. దాన్ని ముందుకు తీసుకెళ్లడానికి ఏపీ ఇన్నోవేషన్స్ సహాయ సహకారాలు అందిస్తుంది. అయితే వివిధ దశల్లో ఎంపిక ప్రక్రియలు ఉంటాయి. ఈనెల 21న ఎస్‌కేయూలోని ఆంధ్రప్రదేశ్ నైపుణ్యాభివృద్ధి కేంద్రంలో ఎంపిక ఉంటుంది.

ఎంపికకు ఇదిగో మార్గం

జిల్లాలోని ప్రతి కళాశాల నుంచి యువత హాజరుకావచ్చు. అయితే వారి ఆలోచనలను నిపుణులను పరిశీలించిన తర్వాత ఎంపిక చేస్తారు. ఆయా అంశాలు ఏమేరకు సమాజానికి ఉపయుక్తం అవుతాయో అధ్యయనం చేస్తారు. అత్యుత్తమమైన వాటిలో 15 మందిని ఎంపిక చేస్తారు. 15 ఆలోచనల వివరాలను ఏపీ ఇన్నోవేషన్‌కు ఆన్‌లైన్‌లో అనుసంధానం చేస్తారు. అనంతరం వివిధ దశల్లో ఆన్‌లైన్‌లో స్క్రీనింగ్ టెస్టు నిర్వహిస్తారు. ఇందులో ముఖ్యమైన ముగ్గురిని మాత్రమే ఎంపిక చేస్తారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి జిల్లా నుంచి మూడు ఆవిష్కరణలను పరిగణనలోకి తీసుకుంటారు. అయితే మంచి ఆలోచనలు ఉంటే ఇంకొంత మందిని ఎంపిక చేసే అవకాశం ఉంది.

సమాజం చెంతకు..

ఏపీ ఇన్నోవేషన్ సొసైటీ, వర్సిటీ ఆఫ్ టెక్సాస్ సహకారంతో తిరుపతిలో 'ఎక్సల్8' కేంద్రం ఏర్పాటు చేశారు. ఇన్నోవేషన్స్‌పై అపార అనుభవం ఉన్న గ్లెన్‌రాబిన్సన్ మేనేజింగ్ డైరెక్టరుగా వ్యవహరిస్తున్నారు. ప్రధానంగా యువ పారిశ్రామిక వేత్తలు, ఆవిష్కర్తలను సమాజానికి అందివ్వాలన్నదే ధ్యేయం. ఈక్రమంలో జిల్లాకు ఒక సంయుక్త సంచాలకుడిని నియమించారు. యువతను ఎలా ఎంపిక చేయాలో ప్రత్యేకంగా తర్ఫీదు కూడా ఇచ్చారు. ఈ శిక్షణకు ఎస్కేయూ నుంచి ఆచార్య నాగభూషణరాజు హాజరయ్యారు. అన్ని జిల్లాల నుంచి ఎంపికైన ఆలోచనలను తిరుపతిలోని ఎక్సల్ 8 కేంద్రంలో పరిశీలన చేస్తారు. అనంతరం మూడు నెలలపాటు యువతకు అవగాహన కల్పిస్తారు. ఆవిష్కరణ, అంకుర పరిశ్రమ, గ్రామీణ ప్రాంతానికి ఉపయుక్తం అయ్యే వరకు సాంకేతిక సహకారం అందిస్తారు. కార్యరూపం దాల్చడానికి సాంకేతిక సహకారం, పరిశ్రమ ఏర్పాటు, మార్కెటింగ్ (లాంగ్వేజ్ ఆఫ్ ఇన్నోవేషన్) ఇలా ఆలోచనను ఓ రూపం ఇస్తారు.



పరిశోధనలు చేస్తున్న యువత

ఆలోచనలకు కార్యరూపం

ఏపీ ఇన్నోవేషన్స్ ఆధ్వర్యంలో యువత కల నెరవేరుతోంది. ఆవిష్కరణలు చేయాలనుకునే యువతకు, యువ పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలనుకొనే వారికి ఇది స్వర్గధామం. ఇప్పటికే ఇన్నోవేషన్స్‌పై తర్ఫీదు ఇచ్చారు. ఈనెల 21న ఎస్కేయూలో నిర్వహించే ఎంపిక ప్రక్రియకు ఎవరైనా హాజరు కావచ్చు. ఎంపికైన ప్రాజెక్టును ముందుకు తీసుకెళ్లే బాధ్యత అమెరికాలోని టెక్సాస్, ఏపీ ఇన్నోవేషన్స్ కేంద్రంపై తీసుకుంటుంది.

- ఆచార్య నాగభూషణరాజు, నైపుణ్యాభివృద్ధి కేంద్రం సంచాలకులు

శ్రీఖాద్రినారసింహుడి ఆలయ సమాచారం

కదిరి పట్టణం: శ్రీఖాద్రీలక్ష్మీనారసింహుడి ఆలయంలో సోమవారం ఉదయం 6 గంటల నుంచి భక్తులకు స్వామివారి దర్శనం ఉంటుంది. ఉదయం ఏడు నుంచి 9 గంటల మధ్య 22 అభిషేకాలు, మూడు స్వర్ణకవచసేవలు నిర్వహిస్తారు. ఉదయం 9 నుంచి 11 గంటల వరకు స్వామి వారు భక్తులకు దర్శనం ఇస్తారు. ఉదయం 11 నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు స్వామివారికి కల్యాణోత్సవం నిర్వహిస్తారు. తిరిగి సాయంత్రం 4గంటల నుంచి రాత్రి 8 వరకు భక్తులకు స్వామివారి దర్శనం కొనసాగుతుంది. స్వామివారి నిత్యాన్నదానంలో ఆదివారం 652మంది భోజనం చేశారు. ఆలయంలో బసచేసేందుకు 15 గదులను రిజర్వుచేసుకున్నట్లు ఆలయవర్గాల సమాచారం. అన్నదానం కోసం భక్తుల నుంచి రూ.13800విరాళం అందినట్లు ఆలయ అధికారులు తెలిపారు.

నేత్రానందం.. అంజన్న రథోత్సవం

నేమకల్లు (బొమ్మనహాళ్), న్యూస్‌టుడే : జిల్లాలో సుప్రసిద్ధ నేమకల్లు ఆంజనేయస్వామి రథోత్సవం ఆదివారం ఉదయం అశేష జనవాహిని మధ్య జరిగింది. తెల్లవారుజామున ఐదు గంటలకు ఆచార సాంప్రదాయం ప్రకారం ఆలయ పూజారులు ఊరేగింపుగా గ్రామ సమీపంలోని దేవర బావి నుంచి ప్రత్యేక జలాన్ని తీసుకొచ్చి స్వామికి అభిషేకం చేశారు. అనంతరం స్వామి వారిని రథోత్సవంపై కూర్చోబెట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తుల మధ్య రథోత్సవాన్ని లాగారు. ఆలయ ఈవో కె.శ్రీనివాసులు, ఆలయ ధర్మకర్త కాశీనాథ్ ఆధ్వర్యంలో ఆలయ కమిటీ సభ్యులు ఆలయ గాలిగోపురం వద్ద నుంచి రథోత్సవాన్ని ప్రారంభించారు. స్వామి ఆలయం నుంచి బసవేశ్వరాలయం వరకు రథాన్ని లాగారు. భక్తులు స్వామివారి రథోత్సవానికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకొన్నారు. ఆంజనేయస్వామి ఉత్సవంలో భాగంగా ఆదివారం సాయంత్రం లంకాదహనం కార్యక్రమాన్ని నిర్వహించారు.



ఆంజనేయస్వామి రథోత్సవం

హిందూపురం

నేటి నుంచి ఉపాధ్యాయులకు టెలీకాన్ఫరెన్స్

లేపాక్షి, న్యూస్‌టుడే: మండలంలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల్లో పనిచేసే ఉపాధ్యాయులకు సోమవారం నుంచి రెండు రోజులపాటు విద్యావిషయాలపై టెలీకాన్ఫరెన్స్ నిర్వహిస్తున్నట్లు ఎంఈవో నాగరాజునాయక్ తెలిపారు. ఎమ్మార్సీ కార్యాలయంలో నిర్వహించే కార్యక్రమానికి మొదటిరోజు 50 శాతం, రెండోరోజు 50 శాతం మంది ఉపాధ్యాయులు హాజరు కావాలన్నారు. 23న ఉన్నత పాఠశాలల్లో పనిచేసే ఉపాధ్యాయులు హాజరు కావాలని ఎంఈవో సూచించారు. మధ్యాహ్న భోజన ఏజెన్సీ నిర్వాహకులు సోమవారం గ్యాస్ కనెక్షన్లు తీసుకోవాలని కోరారు.

నేటి నుంచి విత్తనాల పంపిణీ

ఫైర్‌స్టేషన్‌రోడ్డు(హిందూపురం గ్రామీణం), న్యూస్‌టుడే: హిందూపురం మండలంలోని రైతులు ప్రత్యామ్నాయ పంటల సాగుకు అనువుగా సోమవారం నుంచి వందశాతం రాయితీతో విత్తనాలు పంపిణీ చేస్తున్నట్లు మండల వ్యవసాయాధికారి ఎం.ఇమ్రాన్ పేర్కొన్నారు. హెక్టారుకు 10 కిలోల జొన్న, 25 కిలోల ఉలవ విత్తనాలు ఇస్తామన్నారు. పట్టాదారు పాస్‌పుస్తకం, ఆధార్‌కార్డు నకలు వ్యవసాయాధికారి కార్యాలయానికి తీసుకురావాలని, అనుమతిపొంది ఎంఎఫ్ రోడ్డులోని డీసీఎంఎస్ గోదాముల నుంచి విత్తనాలు పొందొచ్చన్నారు.

పరిగి: మండలానికి 50 క్వింటాళ్ల ఉలవలు సరఫరా అయినట్లు వ్యవసాయ అధికారిణి టి.చైతన్య తెలిపారు. వాటిని వందశాతం రాయితీతో రైతులకు సోమవారం నుంచి పంపిణీ చేస్తామన్నారు. రైతులు పట్టాదారు పాస్ పుస్తకంతోపాటు ఆధార్‌కార్డు వెంట తీసుకురావాలని సూచించారు. వేరుసెనగ సాగు చేసిన రైతులకు ఉలవలు పంపిణీ చేయమన్నారు. ఏ పంట సాగు చేయనివారికి మాత్రమే అందిస్తామన్నారు.

చిలమత్తూరు: మండలంలో ఒక్కో రైతుకు హెకార్టుకు 25 కిలోల చొప్పున వందశాతం రాయితీతో ఉలవలు ఇవ్వనున్నట్లు ఏవో శ్రీలత పేర్కొన్నారు. సోమవారం టేకులోడు, 22న దేమకేతేపల్లి, యగ్నిశెట్టిపల్లి, 23న చిలమత్తూరు, 24న కోడూరు, సుబ్బారావుపేట, 26న శెట్టిపల్లి, 28న మొరసనపల్లి, 29న సోమఘట్ట, 30న చాగలేరు, 31ర వీరాపురం, హుస్సేన్‌పురం, సెప్టెంబరు ఒకటిన కొడికొండ, ఎస్.ముద్దిరెడ్డిపల్లి, కానుమాకులుపల్లి రైతులకు పంపిణీ చేస్తామని వివరించారు.

వక్కలిగ మండల కమిటీ ఎంపిక

అగళి, న్యూస్‌టుడే: వక్కలిగ మండల కమిటీని ఆదివారం ఎంపిక చేసినట్లు కమిటీ సభ్యులు తెలిపారు. మండలకేంద్రంలో జరిగిన కార్యక్రమంలో వక్కలిగ సంఘం మండల అధ్యక్షుడిగా కాంగ్రెస్ కన్వీనర్ మహేంద్రప్ప, ఉపాధ్యక్షుడిగా సతీష్‌తో పాటు 15 మంది డైరెక్టర్లును ఎంపిక చేశారు. కార్యక్రమంలో వక్కలిగ సంఘం సభ్యులు పాల్గొన్నారు.



ఎంపికైన మండల కమిటీ

మరుగుదొడ్లు పూర్తి చేయండి

అగళి, న్యూస్‌టుడే: గ్రామాల్లో నిర్మిస్తున్న మరుగుదొడ్లను వెంటనే పూర్తి చేయాలని తహసీల్దార్ హనుమంతరాయప్ప కోరారు. ఆదివారం హుల్లేకెర, హెచ్‌డీ.తండా గ్రామాల్లో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి ఇంటికి మరుగుదొడ్డి నిర్మించుకోవాలన్నారు. ప్రభుత్వం నిధులు అందజేస్తోందని, త్వరగా పూర్తి చేయాలని సూచించారు. గ్రామాల్లో కొనసాగుతున్న నిర్మాణాలను పరిశీలించారు.

పేరుకే పర్యాటకం...

లేపాక్షిలో తప్పని ఇక్కట్లు

ప్రగతి నామమాత్రం



పార్కింగ్‌స్థలం లేక ఆలయం ప్రధాన రహదారిలో ఇలా...


లేపాక్షి, న్యూస్‌టుడే: లేపాక్షి.. ప్రముఖ పర్యాటక కేంద్రంగా గుర్తింపు పొందిన ప్రాంతం. విజయనగర రాజుల కాలం నాటి దేవాలయం, అతిపెద్ద నందివిగ్రహం ఇక్కడి ప్రత్యేకత. వాటిని తిలకించేందుకు నిత్యం వివిధ రాష్ట్రాల నుంచి పర్యాటకులు వస్తుంటారు. సెలవురోజుల్లో వారిసంఖ్య వేలల్లో ఉంటుంది. ఆలయానికి వచ్చే పర్యాటకులు వాహనాలు నిలిపేందుకు స్థలం లేకపోవడంతో ప్రధాన రహదారుల్లోనే ఆపుతున్నారు. రాకపోకలకు అంతరాయం కలుగుతోంది. ఇందుకు తోడు స్నానవాటికలు, మరుగుదొడ్లు, సరైన వసతిసౌకర్యాలు లేపోవడంతో పర్యాటకులు రాత్రి సమయాల్లో బసచేసేందుకు ఆలోచించాల్సిన దుస్థితి నెలకొంది.

అడుగంటిన జలాలు...

6 వేలకు పైగా జనాభా కలిగిన మండల కేంద్రంలో ప్రజలకు తాగునీరు అందించేందుకు ప్రస్తుతం నాలుగు బోరుబావులు మాత్రమే పనిచేస్తున్నాయి. వాటినుంచి సరఫరా అయ్యే నీరు దిగువ ప్రాంతాలకు వెళ్తుండటంతో ఎగువప్రాంతాల ప్రజలకు ఇక్కట్లు తప్పడం లేదు. నాలుగేళ్లలో 20కిపైగా బోరుబావులు తవ్వించినా భూగర్భజలాలు అడుగంటి ఎండిపోయాయి. ప్రస్తుతం ఎస్సీ కాలనీ, బీసీ కాలనీ, పాత లేపాక్షి తదితర ప్రాంతాలకు ట్యాంకర్లతో నీటిని అందిస్తున్నారు. వెయ్యి అడుగులకు పైగా నూతన బోరుబావులు తవ్వించినా చుక్కనీరు రావటంలేదు.

నిధులు మంజూరైనా...

నంది విగ్రహం వెనుక నుంచి ఆలయం తూర్పు ద్వారానికి వెళ్లే రహదారి పనులు 2016లో నిర్వహించిన లేపాక్షి ఉత్సవాల్లో అర్ధంతరంగా నిలిచిపోయాయి. ప్రస్తుతం పూర్తి చేసేందుకు పర్యాటక శాఖ రూ.72లక్షలు నిధులను మంజూరు చేసింది. పనులు ఇప్పటికీ ప్రారంభానికి నోచుకోలేదు. అక్కడక్కడా అంతర్గత రహదారులు నిర్మించాల్సి ఉంది. మండల కేంద్రం నుంచి గలిబిపల్లికి వెళ్లే రహదారి కంకరతేలి రాకపోకలకు తీవ్ర ఇక్కట్లు ఎదురవుతున్నాయి.



కంకర తేలిన గలిబిపల్లి రహదారి

వైభవంగా రథయాత్ర



సమావేశంలో మాట్లాడుతున్న రాధాకృష్ణప్ప

అగళి: జన్మాష్టమి పురస్కరించుకొని అగళిలో ఆదివారం నిర్వహించిన శ్రీకృష్ణుడి రథయాత్ర కనులపండువగా జరిగింది. స్థానిక ఆర్‌కే కల్యాణ మంటపం నుంచి ప్రారంభమైన యాత్ర పురవీధుల్లో సందడిగా సాగింది. అనంతరం తెదేపా నాయకుడు రామకృష్ణయాదవ్ అధ్యక్షతన జరిగిన సభలో మడకశిర యాదవ కమిటీ ఛైర్మన్ రాధాకృష్ణప్ప, నివృత్తి ఐఎఫ్ఎస్ చిక్కప్పయ్య, తుమకూరు జిల్లా పరిషత్ మాజీ ఛైర్మన్ జీజే రాజన్న పాల్గొని మాట్లాడారు. యాదవులు అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించేందుకు ప్రభుత్వం సహకారం అందించాలన్నారు. కార్యక్రమంలో గుడిబండ, అగళి తెదేపా కన్వీనర్లు మద్దనకుంటప్ప, కుమారస్వామి, కాంగ్రెస్ కన్వీనర్ మహేంద్రప్ప, తెదేపా నాయకులు బసవరాజు, తిప్పేస్వామి, అడ్వొకేట్ రమేష్, ఎంపీటీసీ నంజుండప్ప, సక్రప్ప, సర్పంచులు శివలింగప్ప, కంబన్న తదితరులు పాల్గొన్నారు.

నేడు తపాలా సేవల నిలిపివేత

హిందూపురం అర్బన్, న్యూస్‌టుడే: తపాలా శాఖ హిందూపురం డివిజన్‌లోని అన్ని కార్యాలయాల్లో సోమవారం నో బిజినెస్‌డేగా నిర్ణయించి అన్ని సేవలు నిలిపివేస్తున్నట్లు సూపరింటెండెంట్ కేపీ సాంబశివరావు తెలిపారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ సోమవారం సీఎస్ఐ(కోర్ సిస్టం ఇంటెగ్రేషన్) పరంగా తపాలశాఖ సాఫ్ట్‌వేర్‌ను అప్‌డేట్ చేస్తున్నందున హిందూపురం, ధర్మవరం ప్రధాన తపాలా కార్యాలయాలు, 53 ఉప తపాలా కార్యాలయాలు, 417 శాఖా కార్యాలయాల్లో సేవలు నిలిపివేస్తామన్నారు. మంగళవారం నుంచి అన్ని సేవలు యథావిధిగా కొనసాగుతాయన్నారు. తపాలా వినియోగదారులు గమనించి సహకరించాలని విజ్ఞప్తి చేశారు.



మాట్లాడుతున్న సురేష్

ధ్యానంతో ఒత్తిడి దూరం

హిందూపురం గ్రామీణం, న్యూస్‌టుడే: బెంగుళూరు ఆర్ట్ ఆఫ్ లివింగ్ వ్యవస్థాపకులు, ఆధ్యాత్మిక యోగా గురువు రవిశంకర్ గురూజీ మేధస్సుతో మేళవించిన సుదర్శనప్రక్రియ పలుదేశాల్లో ప్రాచుర్యం పొందిందని ఆ సంస్థ ఆంధ్రప్రదేశ్ ప్రతినిధి కోరె సురేష్ పేర్కొన్నారు. స్థానిక ఎస్‌డీజీఎస్ కళాశాలలో మూడురోజులుగా నిర్వహిస్తున్న ఆనందోత్సవం ప్రత్యక్షప్రసారం ఆదివారం ముగిసింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో మానవులు పలు ఒత్తిళ్లతో సతమతమవుతున్నారన్నారు. ధ్యానం, ప్రాణాయామం, సామూహిక ప్రక్రియలను ఆచరిస్తే ఒత్తిళ్లను అధిగమించవచ్చన్నారు. కార్యక్రమంలో ప్రధానాచార్యులు వీరభద్రప్ప, బలరామిరెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్ ఆర్.కె.రెహమాన్, మార్కెట్‌యార్డు మాజీ ఛైర్మన్ నారాయణరెడ్డి, ఉపాధ్యాయులు, ఆర్ట్ ఆఫ్ లివింగ్ సంస్థ జిల్లా సమన్వయకర్త శ్రీనివాసరెడ్డి, వలంటీర్లు జగదీష్, నారాయణస్వామి, వెంకటస్వామి, శ్రీనివాసులు, పుష్పలత, సంధ్య, గంగాధర్, అంజనరెడ్డి పాల్గొన్నారు.

చదువుతో పాటు నైపుణ్యం అవసరం



సమావేశంలో మాట్లాడుతున్న డీఎస్పీ

పురంలో ఉద్యోగ మేళా

హిందూపురం, న్యూస్‌టుడే: చదువుతో పాటు నైపుణ్యం ముఖ్యమని డీఎస్పీ కరీముల్లా షరీఫ్ పేర్కొన్నారు. పట్టణంలోని కంచి కామాక్షి కల్యాణ మంటపంలో ఆదివారం డీఆర్‌డీఏ, రూడ్‌సెట్, పోలీస్‌శాఖ సంయుక్తంగా ఉద్యోగమేళా నిర్వహించాయి. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ యువత పెడదోవ పట్టకుండా చిన్నపాటి ఉద్యోగాలను ఎంచుకునేందుకు వీలుగా మేళా నిర్వహించడం అభినందనీయమన్నారు. డీఆర్‌డీఏ పీడీ శివప్రసాద్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా 10వ తరగతి, ఆపై చదివి గ్రామీణప్రాంతాల్లో నిరుద్యోగులుగా ఉన్న వారికోసం పలు వృత్తుల్లో స్వల్పకాల వ్యవధి శిక్షణ ఇచ్చి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తోందన్నారు. ఈ అవకాశాన్ని యువత సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రెండురోజుల్లో అనంతపురంలో డాక్టర్ రెడ్డీస్ ల్యాబ్స్ సంస్థ ఇంటర్ ఎంపీసీ, బైపీసీ పూర్తిచేసిన వారికి ఉద్యోగమేళా నిర్వహిస్తోందన్నారు. వారు నిర్వహించే పరీక్షలో ఉత్తీర్ణులైన వారికి ఉద్యోగంతోపాటు ఉన్నత చదువులకు కూడా అవకాశాలు కల్పిస్తున్నారన్నారు. రూడ్‌సెట్ డైరెక్టర్ వెంకటరమణ మాట్లాడుతూ యువతను ఉపాధివైపు మళ్లించాలన్న లక్ష్యంతో శ్రీధర్మస్థల మంజునాథ ఎడ్యుకేషనల్ ట్రస్ట్, సిండికేట్ బ్యాంక్, కెనరాబ్యాంక్ ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతకు పలు విభాగాల్లో స్వల్పకాలిక శిక్షణతో బ్యాంకుల ద్వారా ఆర్థికసాయం అందించి స్వయం ఉపాధికి బాటలు వేస్తున్నారన్నారు. పదో తరగతి ఉత్తీర్ణులైనవారు ఐటీఐ, డిప్లొమా, సెక్యూరిటీ విభాగాల్లో శిక్షణ తీసుకొంటే జిల్లాలో వస్తున్న పరిశ్రమల్లో మంచి అవకాశాలు ఉంటాయని డీఎస్పీ వివరించారు. ఆదివారం నిర్వహించిన మేళాలో 159 మంది దరఖాస్తులు అందించారు. డీఆర్‌డీఏ, రూడ్‌సెట్‌లో శిక్షణకు 129 మంది, ఉద్యోగాలకు 30 మంది ఎంపికైనట్లు తెలిపారు. కార్యక్రమంలో సీఐలు రాజగోపాల్‌నాయుడు, మధుసూదన్, ఇదురుబాషా, ఎస్ఐలు దిలీప్‌కుమార్, రాజశేఖర్‌రెడ్డి, సిబ్బంది, నిరుద్యోగ యువత పాల్గొన్నారు.

అమరాపురంలో వైద్య శిబిరం

అమరాపురం: స్థానిక ప్రాథమిక పాఠశాలలో ఆదివారం వైద్య ఆరోగ్య మైత్రి కూటమి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం జరిగింది. మండలంతోపాటు సమీప కర్ణాటక గ్రామాల నుంచి 350 మంది రోగులు హాజరయ్యారు. హిందూపురం కంటి వైద్యులు కృష్ణమోహన్, సామాన్య వ్యాధి నిపుణులు వెంకటరమణనాయక్ రోగులను పరీక్షించి మందులు అందజేశారు. శిబిరంలో పాల్గొన్న రోగులకు మైత్రి కూటమి సభ్యులు డాక్టర్ బసవరాజు, అల్తాఫ్, శ్రీనివాసమూర్తి, మంజునాథ్ సహకరించారు.

హిందూపురం

అలరించిన చిన్నారుల నృత్యం

హిందూపురం పట్టణం, న్యూస్‌టుడే: స్థానిక వాసవి ధర్మశాలరోడ్డులో ఈట్‌స్ట్రీట్ ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. చిన్నారులు నృత్యాలతో ఆకట్టుకున్నారు. పోటీల్లో గెలుపొందిన చిన్నారులకు నిర్వాహకులు దీక్షిత్, సునీల్, కృష్ణ, చైతన్య, తేజేష్ తదితరులు బహుమతులు అందజేశారు.


కార్మికుడికి ఆర్థికసాయం



బాధితుడికి నగదు అందజేస్తున్న శ్రీనివాసులు తదితరులు

చౌళూరు(హిందూపురం గ్రామీణం),న్యూస్‌టుడే: పరిశ్రమలో పని చేస్తూ ప్రమాదంబారిన పడిన కార్మికుడికి సహచరులు ఆర్థికసాయం అందించారు. చౌళూరుకి చెందిన కృష్ణప్ప తూముకుంట పారిశ్రామికవాడలోని రోల్‌వెల్ పరిశ్రమలో పనిచేసేవాడు. గతనెలలో ప్రమాదవశాత్తు ఇనుపకడ్డీ పడి కాలు విరిగిపోయింది. చికిత్సకు అధికమొత్తం అవుతుందని వైద్యులు పేర్కొనటంతో స్థోమతలేక ఇంట్లోనే ఉంటున్నాడు. భార్య, ఇద్దరు పిల్లల పోషణ కష్టతరంగా మారింది. ఈ నేపథ్యంలో పరిశ్రమలో పనిచేసే కార్మికులు స్పందించి కార్మిక సంఘం ప్రధానకార్యదర్శి సి.ఎ.రవికుమార్, కోశాధికారి సత్యనారాయణ ఆధ్వర్యంలో సహచరులందరూ ఆర్థిక సాయం అందించాలని నిర్ణయించారు. వారంరోజులుగా విరాళాలు సేకరించి రూ.31 వేలు పోగుచేశారు. ఆదివారం ఓపీడీఆర్ రాష్ట్ర అధ్యక్షుడు ఎం.శ్రీనివాసులు చేతులమీదుగా బాధిత కార్మికుడు కృష్ణప్పకు నగదు అందచేశారు. కార్యక్రమంలో కార్మికసంఘం నాయకులు చిన్నప్పయ్య, నాగరాజు, హరినాథరెడ్డి, మంజునాథ్, వెంకటేష్, మెహబూబ్‌బాషా, రమేష్, రాఘవేంద్ర, సురేష్, సోమశేఖర్ పాల్గొన్నారు.

మందుల వినియోగంతో మూర్ఛ దూరం



అవగాహన కల్పిస్తున్న రామ్మూర్తి

బాలాజీనగర్(హిందూపురం అర్బన్), న్యూస్‌టుడే: సక్రమంగా మందులు వినియోగిస్తే మూర్ఛ బారినుంచి బయటపడొచ్చని జనవిజ్ఞానవేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఇటీ రామ్మూర్తి తెలిపారు. ఆల్‌హిలాల్ పాఠశాలలో ఆదివారం జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో మూర్ఛ నివారణ ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. కొడిగెనహళ్లి ఏపీ రెసిడెన్షియల్ కళాశాల ప్రధానాచార్యులు వాసుదేవరెడ్డి ప్రారంభించారు. డాక్టర్ ఈటీ రామ్మూర్తి, వాసుదేవరెడ్డి తదితరులు మాట్లాడుతూ మూర్ఛ బాధితులు ఇతరులతో సమానంగా అన్ని పనులు చేయొచ్చని, నీరు, నిప్పు, ఎత్తైన ప్రాంతాల్లో పర్యటించే సమయంలో జాగ్రత్తలు తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. శిబిరంలో 273 మంది బాధితులకు నెలకు సరిపడా మందులు ఉచితంగా అందించారు. జవివే ప్రతినిధులు రాజశేఖర్, కొండారెడ్డి, అంజినరెడ్డి, రామకృష్ణ, అతావుల్లా, శ్రీనివాసులు, నాగేంద్రచారి, లక్ష్మీపతి, ఉగ్రప్ప, అన్వర్, అబ్దుల్ హక్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

పురంలో పోలీసుల తనిఖీలు

హిందూపురం, న్యూస్‌టుడే: హిందూపురం పట్టణంలోని లాడ్జిలు, ఆర్టీసీ బస్టాండ్, పరిగి బస్టాండ్, రైల్వేస్టేషన్లను ఆదివారం రాత్రి డీఎస్పీ కరీముల్లా ఆధ్వర్యంలో సీఐ ఇదుర్‌బాషా, సిబ్బంది తనిఖీలు చేశారు. లాడ్జిలకు అపరిచిత వ్యక్తులు వస్తే వెంటనే సమాచారం ఇవ్వాలని నిర్వాహకులను ఆదేశించారు. గుర్తింపు కార్డులు చూసి గదులు అద్దెకు ఇవ్వాలన్నారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.

చిలమత్తూరులో ప్రత్యేక ప్రార్థనలు

చిలమత్తూరు, న్యూస్‌టుడే: మండలకేంద్రంలోని ప్రిన్స్ ఆఫ్ పీస్ చర్చి వార్షికోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు జరిగాయి. పాస్టర్ హనోక్‌బాబు ఆధ్వర్యంలో బెంగళూరు చెందిన ముఖ్య అతిథి పాస్టర్ సుబ్బారావు సంకీర్తనలు వినిపించారు. సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాలు జరిగాయి.

23న రుణమేళా

గుడిబండ: స్థానిక మండల పరిషత్తు కార్యాలయంలో 23న రుణమేళా నిర్వహించనున్నట్లు ఎంపీడీవో శివయ్య తెలిపారు. 2017-18 ఆర్థిక సంవత్సరంలో వివిధ కార్పొరేషన్ల ద్వారా స్వయం ఉపాధి కోసం నమోదు చేసుకున్న లబ్ధిదారులకు ముఖాముఖి ఉంటుందన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, కాపు కార్పొరేషన్లు, వివిధ సమాఖ్యల ద్వారా రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న వారు కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు, ఆధార్, రేషన్‌కార్డులతో హాజరుకావాలన్నారు. సిండికేట్ బ్యాంకు గుడిబండ పరిధిలోని లబ్ధిదారులు బుధవారం ఉదయం 10 గంటల నుంచి, రాళ్లపల్లి, మోరుబాగల్ ఆంధ్రాబ్యాంకు పరిధిలోని లబ్ధిదారులకు మధ్యాహ్నం 2 నుంచి ముఖాముఖి ఉంటుందన్నారు.

దేశప్రగతికి ఎనలేని కృషి



నివాళి అర్పించిన కాంగ్రెస్ నాయకులు

హిందూపురం అర్బన్: దివంగత, మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ ప్రవేశపెట్టిన సాంకేతిక పరిజ్ఞానంతో దేశం ప్రగతి వైపు నడిచిందని పలువురు కాంగ్రెస్ నాయకులు అన్నారు. రాజీవ్‌గాంధీ జయంతి సందర్భంగా ఆదివారం స్థానిక రాజీవ్‌కూడలిలోని రాజీవ్‌గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. నాయకులు ఆదిమూర్తి, శైవలిరాజశేఖర్, రఫూఫ్, బి.జబీ, పీరూసాబ్, ఎన్‌ఎస్‌యూఐ ప్రతినిధులు మనోజ్, సైమన్, బీసీ సెల్ చిరంజీవి, రాజు, మైనార్టీ నాయకులు ఫయాజ్, మహబూబ్, యూసీఫ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ ప్రగతి, పార్టీ అభివృద్ధికి రాజీవ్‌గాంధీ ఎనలేని కృషి చేశారన్నారు. ఆయన బాటలో కాంగ్రెస్ నాయకులు నడవాలన్నారు.

రాయితీ రుణాలకు ముఖాముఖి

చిలమత్తూరు, న్యూస్‌టుడే: ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, కాపు కార్పొరేషన్ రాయితీ రుణాలకు ముఖాముఖి నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో శివానంద్‌నాయక్ తెలిపారు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు ఆన్‌లైన్ దరఖాస్తుపత్రం, ఆధార్, రేషన్‌కార్డు తదితర ధ్రువీకరణపత్రాలు తప్పనిసరిగా తీసుకురావాలన్నారు. ఎంపీడీవో కార్యాలయంలో 21న చిలమత్తూరు ఎస్‌బీఐ, సిండికేట్, దేమకేతేపల్లిలోని ఎస్‌బీఐ లబ్ధిదారులు, 23న కోడూరు, కొడికొండ, బూదిలి ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంక్ లబ్ధిదారులకు ముఖాముఖి నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.

ఉపాధ్యాయులకు సన్మానం

నీలకంఠాపురం(మడకశిర గ్రామీణం), న్యూస్‌టుడే: విద్యార్థులు ఉన్నతస్థాయికి ఎదిగితే అదే గురువుకు ఇచ్చే నిజమైన గౌరవమని డీవైఈవో నాగభూషణం పేర్కొన్నారు. అదివారం నీలకంఠాపురంలోని ఉన్నత పాఠశాలలో 2002లో పదో తరగతి చదివిన విద్యార్థులు గురువులను సన్మానించారు. పాఠశాల అభివృద్ధికి, సౌకర్యాల కల్పనకు కృషి చేయాలని డీవైఈవో కోరారు. అనంతరం రొళ్ల ఎంఈవో శ్రీధర్, మాజీ ఎంఈవో గోవిందప్ప, ఉపాధ్యాయులు దాసేగౌడ్, సుబ్రహ్మణ్యం, శివన్న, పార్వతమ్మలను పూర్వ విద్యార్థులు శాలువా, పూలమాలలతో సన్మానించారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు బాలు, నాగేంద్ర, నాగభూషణం, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

విద్యాభివృద్ధిలో ఉపాధ్యాయుని పాత్ర కీలకం

కోడిపల్లి(లేపాక్షి), న్యూస్‌టుడే: విద్యాభివృద్ధిలో ఉపాధ్యాయుడు రవిశంకర్ కీలకపాత్ర పోషించారని సర్పంచి నాగమ్మ అన్నారు. కోడిపల్లి పంచాయతీ పి.కొత్తపల్లి నుంచి బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయుడు రవిశంకర్‌ను ఆదివారం ఎస్‌ఎంసీ కమిటీ సభ్యులు సన్మానించారు. ఎంఈవో నాగరాజునాయక్, సర్పంచి మాట్లాడుతూ సమాజంలో ఉపాధ్యాయులకు ప్రత్యేక గుర్తింపు ఉందన్నారు. ఉత్తమపౌరులను తయారు చేయడంలో ఉపాధ్యాయుల కృషి ఎనలేనిదన్నారు. కార్యక్రమంలో పులమతి పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కృష్ణమోహన్‌రెడ్డి, ఉపాధ్యాయులు నరసింహారెడ్డి, మోహన్‌బాబు, విజయశేఖర్, ప్రదీప్‌కుమార్, ఇలియాజ్, వరదన్న, తదితరులు పాల్గొన్నారు.




ఉపాధ్యాయున్ని సన్మానిస్తున్న సర్పంచి తదితరులు

సేంద్రీయ ఎరువులతో అధిక దిగుబడి

దేమకేతేపల్లి(చిలమత్తూరు), న్యూస్‌టుడే: రైతులు సేంద్రీయ ఎరువులతో అధిక దిగుబడి సాధించవచ్చని బెంగళూరు చెందిన స్వామియోగి తెలిపారు. ఆదివారం మండలంలోని దేమకేతేపల్లి సమీపం మంజునాథ పిరమిడ్ ఆర్గానిక్ గోశాలలో సేంద్రీయ ఎరువులపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో ఆశ్రమ నిర్వాహకులు చంద్రశేఖర్, నిషా, మంజునాథ తదితరులు పాల్గొన్నారు.

ఐఐటీ ప్రాంగణ ప్రతినిధిగా పురం విద్యార్థి

హిందూపురంఅర్బన్,న్యూస్‌టుడే: చిత్తూరు జిల్లా మిట్స్ ఇంజినీరింగ్ కళాశాలలో బీటెక్ తృతీయ సంవత్సరం చదువుతున్న హిందూపురం పట్టణానికి చెందిన సీజే తేజసాయి కాన్పూర్ ఐఐటీ ప్రాంగణ ప్రతినిధిగా ఎంపికైనట్లు కళాశాల ప్రధానాచార్యులు యువరాజ్ తెలిపారు. ఈ మేరకు విద్యార్థికి నియామకపత్రం అందించారు. కాన్పూర్‌లో నిర్వహించే సదస్సు, విద్యార్థుల కార్యశాల, ప్రాజెక్టులను తెలియజేస్తారన్నారు. కళాశాల యాజమాన్యం, ఉప ప్రధానాచార్యులు రామ్‌కుమార్, విభాగాధిపతి శక్తిగణేష్, అధ్యాపకులు అభినందించారు.



పత్రం అందిస్తున్న కళాశాల ప్రధానాచార్యులు

కూరగాయల ధరలు(కిలో/రూ.ల్లో)(నిన్నటివి)

వంకాయ 30, మిరప 60-70, బీరకాయ 40, గోరుచిక్కుడు 30, బెండకాయ 30, బీన్స్ 40, టమోటా 40, ముల్లంగి 30, కోస్ 20, కాలీఫ్లవర్(ఒకటి) 20, మునక్కాయలు 60, ఉల్లిపాయలు 40, వెల్లుల్లి 80, ఆలుగడ్డలు 20, బీట్‌రూట్ 40, కాకర 60, క్యారెట్ 60, సొరకాయ 30, క్యాప్సికమ్ 40, పచ్చిబఠాణి 30, ఎండుకొబ్బరి 100, గుమ్మడికాయ 40, దొండకాయ 40, బఠాణి 100, చిక్కుడు 40, పొట్లకాయ 40.

నిత్యావసర వస్తువులు(కిలో/రూ.ల్లో)

బియ్యం(సన్నవి) 48, పెద్దబియ్యం 35, రాగులు 40, ధనియాలు 80-110, కందిపప్పు 60-70, పెసళ్లు 120, పెసరబ్యాళ్లు 130, బియ్యపుపిండి 35, జొన్నలు (తెల్లవి) 22, సజ్జలు 20, సెనగలు 80, బెల్లం 50-60, మంచినూనె(వేరుసెనగ) 102, పామాయిల్ 80, గోధుమపిండి 25, గోధుమరవ్వ 50, సెనగపప్పు 75, ఉద్దిపప్పు 120, చక్కెర 42, మైదాపిండి 15, ఎండుమిర్చి 60, అలసందులు 50, ఆటుకులు 40, రాగిపిండి 45.

పోలీసుల అత్యుత్సాహం!

హిందూపురం, న్యూస్‌టుడే: దాడి కేసులో పోలీసులు అత్యుత్సాహం ప్రదర్శించారు. నిందితులను అరెస్టు చేయకుండా గదిలో బంధించి చిత్రహింసలకు గురిచేసినట్లు తెలిసింది. ఈ ఘటన హిందూపురం సర్కిల్ పరిధిలోని చిలమత్తూరులో చోటుచేసుకొంది. విశ్వసనీయ సమాచారం మేరకు... బాగేపల్లి నుంచి హిందూపురం వెళ్లే ప్రైవేటు బస్సు అడిగినచోట ఆపలేదంటూ ఈనెల 13న చిలమత్తూరుకు చెందిన కొందరు యువకులు గొడవ చేశారు. వాహనాన్ని ఆపి చోదకుడ్ని చితకబాదారు. అస్వస్థతకు గురికావడంతో ప్రాథమిక చికిత్స అందించి అనంతరం మెరుగైన వైద్యం కోసం బెంగళూరుకు తరలించారు. ఈ నేపథ్యంలో నిందితులపై చిలమత్తూరు పోలీసులు దృష్టి సారించారు. దాడికి పాల్పడినట్లు చెబుతున్న వ్యక్తుల్లో నలుగురిని కొడికొండ సమీపంలోని రొద్దంవారిపల్లి వద్ద 17న రాత్రి పట్టుకున్నారు. ద్విచక్రవాహనాన్ని స్వాధీనం చేసుకుని అక్కడే ఓ గదిలో ఉంచి చితకబాదినట్లు తెలిసింది. చిలమత్తూరు స్టేషన్‌కు తీసుకొచ్చి కేసు నమోదు చేసి కోర్టుకు పంపాల్సి ఉండగా హిందూపురం సమీపంలోని మోదారోడ్డులోని ఓ కర్మాగారంలో ఉంచి అనంతరం హిందూపురంలోని ఓ కాలనీకి తీసుకెళ్లి చితకబాదారు. దాడి ఘటనలో పాల్గొన్న వారందరికీ ఫోన్లు చేయించారు. తాము తీసుకొచ్చిన విషయాన్ని ఎవరికీ చెప్పొద్దని బెదిరించారు. విషయం ఉన్నతాధికారులకు చేరటంతో వారు తక్షణం స్టేషన్‌కు తీసుకెళ్లాలని సూచించారు. మరుసటిరోజు మధ్యాహ్నం ఠాణాకు తీసుకెళ్లి తెల్లకాగితాలపై సంతకాలు తీసుకుని వదిలిపెట్టారు. అరెస్టు చేసి కోర్టుకు పంపాల్సింది పోయి చితకబాదటం, బెదిరింపులకు దిగటం పోలీసువర్గాల్లోనే చర్చనీయాంశమైంది. ఇదే విషయమై డీఎస్పీ కరీముల్లా షరీఫ్ మాట్లాడుతూ చిలమత్తూరు పోలీసులు చేసిన తప్పిదాలు తమ దృష్టికి కూడా వచ్చాయని ఉన్నతాధికారులతో మాట్లాడి చర్యలు తీసుకుంటామన్నారు.

పదోన్నతులు కల్పించాలి

అనంతపురం విద్య, న్యూస్‌టుడే: పాఠశాల సహాయకులకు జూనియర్ లెక్చరర్లుగా ఉద్యోగోన్నతి కల్పించడానికి అడ్డంకిగా మారిన జీఓలను వెంటనే రద్దు చేయాలని జూనియర్ లెక్చరర్ల పదోన్నతుల సాధన సమితి డిమాండ్ చేసింది. ఆదివారం కొత్తూరు ప్రభుత్వ పాఠశాలలో సమావేశం నిర్వహించారు. పాఠశాల విద్య, మాధ్యమిక విద్యను ఒకే శాఖగా మార్చాలని కోరారు. ప్రభుత్వం గతంలో ఇచ్చిన ఉత్తర్వులపై పునరాలోచించాలన్నారు.

CLASSIFIEDS

BIRTHDAY GREETINGS





అమ్మ: Y.ధరణి (సి.త్రివేణి)
నాన్న: Y.ధనుంజయరెడ్డి
నాన్నమ్మ: Y.లక్ష్మిదేవి
తాత: Y. జయచంద్రారెడ్డి
పెద్దనాన్న: Y.ప్రసాద్‌రెడ్డి
అనంతపురము. 9441191274

తాత: C.వెంకటరామిరెడ్డి
అమ్మమ్మ: C.లక్ష్మిదేవి
మామయ్య: C.క్రిష్ణారెడ్డి
అత్త: C.సంధ్యారాణి
పిన్ని: C.అనూష, కల్లూరు.

BUSINESS SERVICES

BUSINESS OFFER

ప్రపంచప్రఖ్యాతిగాంచిన 100% ఆర్గానిక్ Alovera (కలబంద) ఉత్పత్తులను మార్కెటింగ్ చేయుటకు జిల్లా అంతటా డిస్ట్రిబ్యూటర్లు కావలెను. (No Investment) ✆ 84285 75969.

థర్మాకోల్ & పేపర్ ప్లేట్స్, టీ కప్స్, అగరబత్తి తయారు చేయు మెషిన్లు & రా మెటీరియల్ కలవు. నె॥ 20 వేలు పైగా ఆ॥, బై బ్యాక్ అగ్రిమెంట్. స్కై ఇంజినీరింగ్ కం॥, ఉప్పల్, HYD. ✆ 95738 47145.

ప్లాస్టిక్ పరిశ్రమ: మెషిన్లు అమ్మకం, ఇంటివద్దనే సరుకు తయారీ, ముడిసరుకు ఇచ్చి తయారైనది కొంటాం. నెలకు 20 వేలు పైగా ఆదాయం. 5 సం॥ బై బ్యాక్ అగ్రిమెంట్. బాలాజీ ఎం॥ప్రై॥, ✆ 95810 56712.

PACKERS & MOVERS

All India ప్యాకర్స్ & మూవర్స్, మారుతి నగర్, ATP. మీరు ఇల్లు మారుతున్నారా? లోకల్ +All Over India ఎక్కడికైనా మీ ఫర్నీచర్ Shift చేయబడును. ✆ 9100314721.

COMPUTER EDUCATION

Introduction Offer C, M.S.office, Web Technology, HTML, Any Course only 500/- Spoken English - 1500/- Mouse I Tech, Ph: 9966328889.

EDUCATION

SPOKEN ENGLISH

మీ ఇంట్లో ఉంటూ ప్రతిరోజు 1 గం॥ ఫోన్ ద్వారా ఇంగ్లీష్ నేర్చుకోవాలనుకుంటున్నారా? (5 am to 11 pm). మీ ఇంట్లోనే హోమ్ ట్యూషన్ లేదా ఇన్స్టిట్యూట్‌లో ట్రైనింగ్ కొరకు ✆ 9440741997. (sin: 2006)

COACHING CENTRES

Inter Chemistry / Physics Practicals Classes. 20% Discount for 1st 50 enrolled Students. Con: 8919407094, 9948439451.

HEALTH CARE

DIABETIES

షుగర్, బి.పి., గుండెకు ప్రత్యేకముగా చూడబడును. Master Health Check @ 3500 రూ. 2D Echo, TMT, X-Ray, ECG అన్ని పరీక్షలు డాక్టర్ కన్సల్టెన్సీ. అమృత హాస్పిటల్, సాయినగర్ 1st Cross, ATP. 9885161342.

PROFESSIONAL SERVICES

ASTROLOGY

శ్రీదుర్గావైష్ణవి జ్యోతిష్యకేంద్రం పండిత్ శ్రీ దేవేందర్‌రావ్ గారు. కేరళ, బెంగాళీ, అగోరి, నాగసాధువిద్య నుంచి మీకు ఎలాంటి కఠిన నిగూఢ సమస్యలకు కొద్దిరోజులలో పరిష్కారం చూపగలరు. 09008429340.

REAL ESTATE

HOUSE FOR SALE

అనంతపురం RTC బస్టాండుకు అతి సమీపంలో 2.5 సెంట్లలో 2 BHK హౌస్, 42 Lakhsకు కట్టించి ఇవ్వబడును. Only One ప్లాటు మాత్రమే కలదు. సంప్ర॥ 9966738330, 9949999621.

ATP కళ్యాణదుర్గం రోడ్డు జొన్నా ఐరన్‌మార్ట్ ఎదురుగా గల కాలనీల మధ్యలో 30', 25' వెడల్పు గల తారు రోడ్లు, ఓవర్‌హెడ్ ట్యాంక్‌తో అన్ని సౌకర్యాలతో లే అవుట్‌లో 100% వాస్తుతో మోడ్రన్ Elevetionsతో కొత్తగా నిర్వహించబడుతున్న 50 ఇండ్ల (Row Houses) గృహ సముదాయము. 9063552577, 9966146485.

PLOT FOR SALE

అనంతపురం – బళ్లారి హైవేకి ERA ఇంటర్నేషనల్ స్కూల్ ప్రక్కనకల Venture నందు Plots Salesకి కలవు. సంప్ర॥ అనిల్‌కుమార్ 9866190886.

JOBS

అనంతపురం పట్టణములో 3 స్టార్ హోటల్స్ నందు పనిచేయుటకు సెక్యూరిటీ గార్డ్స్, (కంప్యూటర్ ఆపరేటర్స్) సూపర్‌వైజర్స్, Ex-సర్వీస్‌మెన్, రూం బాయ్స్, హౌస్ కీపింగ్ బాయ్స్ & గర్ల్స్, వంట మనుషులు, పనిమనుషులు, సప్లయర్స్, లేబర్స్ స్త్రీ/పు అర్జెంటుగా కావలెను. Ph: 9550437944.

S.K.V.R కంపెనీలో పనిచేయుటకు BSc (కెమిస్ట్రీ), ITI ఆల్‌ట్రేడ్స్, హెల్పర్స్ ప్యాకింగ్ బాయ్స్ సూపర్‌వైజర్స్, లేడిటెలికాలర్స్ కావలెను. జీతం:10000 To 17000/-PM డైరెక్ట్ ✆ 9553650060/ 9553633437

Wanted Male Managers for MNC. Qly: Inter/ Degree, Age: 18-30 (Un Married) Earn 12,000 During Training, 35,000 After Training. ✆ 99854 14206.

కడపటౌన్‌లోని హిమాలయ మల్టీస్పెషాలిటీ హాస్పిటల్‌లో పనిచేయుటకు క్వాలిఫైడ్ నర్సులు అనగా B.Sc మరియు GNM సిస్టర్స్ కావలెను. 9440348948.

మనజిల్లాలోని లిమిటెడ్ కంపెనీలకు సూపర్‌వైజర్స్, హెల్పర్స్ I.T.I. వారు కావలెను. జీతం: 16 వేలు O.T. కలదు. రూము+ భోజనం ఫ్రీ. సంప్రదించండి. సెల్: 9618961130.

ప్రముఖ లిమిటెడ్ కంపెనీలలో డైరెక్ట్ జాబ్ సూపర్‌వైజర్లు, వర్కర్స్, ప్యాకింగ్‌బాయ్స్ కావలెను. జీతం: 13,000- 17,000 రూమ్+ భోజనం ఫ్రీ ✆ 70952 64342, 70952 64386.

అర్జెంట్‌గా కావలెను: SSBS కంపెనీనందు పనిచేయుటకు సూపర్‌వైజర్లు, సీనియర్, జూనియర్ అకౌంటెంట్స్, కం॥ ఆపరేటర్స్, హెల్పర్స్. జీతం: 18 - 24 వేలు. ✆ 72860 55526, 70953 08439.

ప్రముఖ కం॥లో పనిచేయుటకు సూ॥వైజర్స్, హెల్పర్స్, ప్యాకర్స్ కావలెను. జీ॥ 17 వేలు. OTతో ఆపైన. రూం+భో॥ ఫ్రీ. Q:5th ఆపైన. 7097123055, 7097422984.

Wanted Lady Experenced Teachers to teach 1st Class to 7th class all subjects. A.J.E.M. School, Aravind Nagar. Ph: 7075097711.

DRIVERS

బెంగుళూరులోని ఎయిర్‌పోర్టునందు పనిచేయుటకు టాక్సీ బ్యాడ్జ్ కమర్షియల్ లైసెన్స్‌గల అనుభవంగల డ్రైవర్లు కావలెను. వసతి సౌకర్యం కలదు. ✆ 73489 98216.

TOURS & TRAVELS

విమాన టికెట్స్, పాస్‌పోర్ట్, వీసా, రైల్వే టికెట్స్, కరెన్సీ ఎక్ఛేంజ్ మరియు పాన్‌కార్డ్ కొరకు సంప్ర॥ అహ్మద్ ట్రావెల్స్. Cell: 7416350849, 9393711283.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.



ప్రయాణం.. ప్రాణ సంకటం

ధర్మవరం పట్టణం శివానగర్ ప్రధాన రహదారిపై ఆదివారం ఈ దృశ్యాన్ని 'న్యూస్‌టుడే' తన కెమెరాలో బంధించింది. ఆరుగురితో వెళ్తున్న ద్విచక్ర వాహనాన్ని రహదారిపై ఉన్నవారు చూసి ఇలా వెళితే ప్రమాదం కాదా అని పేర్కొన్నారు.

- న్యూస్‌టుడే, ధర్మవరం

ఏపీటీఓఏల అధ్యక్షుడిగా సూర్యనారాయణ

అనంతపురం(శ్రీనివాస్‌నగర్), న్యూస్‌టుడే: ఏపీ సాంకేతిక అధికారుల సంఘం(ఏపీటీఓఏ) జిల్లా నూతన కమిటీ ఏర్పాటైంది. జిల్లాలోని పలు ప్రభుత్వ ఇంజినీరింగ్ శాఖల్లో పని చేసే సాంకేతిక అధికారుల(టీఓ) సర్వసభ్య సమావేశం ఆదివారం హెచ్చెల్సీ కాలనీలోని ఆ సంఘం కార్యాలయంలో జరిగింది. అన్ని శాఖల్లో నెలకొన్న తమ సమస్యలపై చర్చించారు. ఆ తర్వాత మూడేళ్ల కాల పరిమితితో నూతన కమిటీ ఏర్పాటైంది. జిల్లా అధ్యక్షుడిగా హంద్రీనీవా సర్కిల్ టీఓ సూర్యనారాయణ, వర్కింగ్ అధ్యక్షుడు ఆర్అండ్‌బీ డివిజన్ వెంకటరమణ, కార్యదర్శి పీఆర్ శాఖ అబ్దుల్ కలీమ్, కోశాధికారి ప్రజారోగ్యశాఖ కేపీ శ్రీనివాసులు, ఉపాధ్యక్షుడు ఆర్‌డబ్ల్యూఎస్ శాఖ ఎం.శ్రీనివాసులు, సహాయ కార్యదర్శిగా పీహెచ్ సర్కిల్ గోవింద్‌నాయక్, కార్యనిర్వాహక కార్యదర్శిగా హెచ్చెల్సీ సర్కిల్ ఎంవీఎన్ ప్రసాద్‌లను నియమించారు.

22న జాబ్‌మేళా

అనంతపురం(శ్రీనివాస్‌నగర్), న్యూస్‌టుడే: ఈనెల 22వ తేదీ ఉదయం 10 గంటలకు టీటీడీసీ ఆవరణలో హైదరాబాద్ డాక్టర్ రెడ్డీస్ ల్యాబ్‌లో ఉద్యోగాల భర్తీకి మేళా జరుగుతుందని డీఆర్‌డీఏ-వెలుగు పీడీ వెంకటేశ్వర్లు తెలిపారు. 18-21ఏళ్ల మధ్య వయసు కల్గిన యువకులు మాత్రమే అర్హులు. వార్షిక వేతనం రూ. 1.45 లక్షలు ఉంటుంది. ఇంటర్‌లో ఎంపీసీ, బైపీసీలో 2017లో కనీసం 60 శాతంతో ఉత్తీర్ణత పొంది ఉండాలి. ఉద్యోగం చేస్తూ ఉన్నత చదువులకు అవకాశం కల్పిస్తారు. తొలి రెండేళ్లు రాయితీతో కూడిన వసతి, భోజనం ఉంటుందన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు

నేటి నుంచి రాష్ట్ర సబ్‌జూనియర్ ఫుట్‌బాల్ పోటీలు

అనంతపురం క్రీడలు, న్యూస్‌టుడే: ఆర్డీటీ, జిల్లా ఫుట్‌బాల్ సంఘం ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి సబ్‌జూనియర్ బాలుర ఫుట్‌బాల్ పోటీలు సోమవారం నుంచి ప్రారంభం కానున్నాయి. అనంత క్రీడాగ్రామంలో జరిగే ఈ పోటీల కోసం రెండు మైదానాలను ముస్తాబు చేశారు. లీగ్ కమ్ నాకౌట్ పద్ధతిలో నిర్వహించే ఈ పోటీల్లో రాష్ట్రంలోని 13 జిల్లాల జట్లు పాల్గొంటున్నాయి. మూడురోజుల పాటు కనువిందు చేయనున్న ఫుట్‌బాల్ పోటీల్లో పాల్గొనే వివిధ జిల్లాల జట్లు ఆదివారమే అనంతకు చేరుకున్నాయి. ప్రారంభోత్సవానికి ఎస్పీ అశోక్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరుకానున్నట్లు జిల్లా ఫుట్‌బాల్ సంఘం కార్యదర్శి నాగరాజు తెలిపారు. ఎలాంటి లోటుపాట్లు లేకుండా అన్ని హంగులు చేశామని ఆయన వివరించారు. బాగా రాణించిన వారిని జాతీయస్థాయి పోటీలకు ఎంపిక చేస్తామన్నారు.

అంబేడ్కర్ సార్వత్రిక వర్సిటీలో సెమిస్టర్ విధానం

అనంతపురం విద్య, న్యూస్‌టుడే: అంబేడ్కర్ సార్వత్రిక వర్సిటీలో ఇకపై సెమిస్టర్ విధానం అమలు చేస్తున్నారని ఆర్ట్స్ కళాశాల అధ్యయన కేంద్రం సమన్వయకర్త రంగస్వామి పేర్కొన్నారు. ఆదివారం కళాశాలలోని అధ్యయన కేంద్రంలో జిల్లాలోని అకడమిక్ కౌన్సిలర్లకు అవగాహన కల్పించారు. ఈ విద్యా సంవత్సరం నుంచే సెమిస్టర్ విధానం అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఈక్రమంలో చాయిస్‌బేస్డ్ విధానంపై అవగాహన కల్పించారు. రెగ్యులర్ విధానంలో ఉండటంతో వర్సిటీ ఈ నిర్ణయం తీసుకుందన్నారు.



శతరుద్రీయం హోమాన్ని నిర్వహిస్తున్న కమిటీ సభ్యులు

వైభవంగా శతరుద్రీయ హోమం

పంపనూరు (ఆత్మకూరు) న్యూస్‌టుడే: మండల పరిధిలోని పంపనూరు గ్రామంలోని శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర ఆలయంలో శ్రావణ మాసం చివరి ఆదివారం సందర్భంగా విశేష పూజలు నిర్వహించారు. దీనిలో భాగంగా చేపట్టిన శతరుద్రీయం హోమంలో వేలాది భక్తులు పాల్గొన్నారు. ఈ హోమం కోసం అరటి పిలకలతో ప్రత్యేకంగా అలంకరించారు. ఉదయం నుంచి భక్తులు స్వామివారి దర్శనానికి బారులు తీరారు. ఉదయం నుంచి అభిషేకాలు, పాలాభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో ఆలయానికి రావడంతో స్వామివారి నామంతో ఆలయం మారుమోగింది. ఆలయంలోని యాగమండపంలో నిర్వహించిన రాహుకేతు హోమాల్లో 57 కుటుంబాలు పాల్గొన్నాయి. మధ్యాహ్నం ఒంటి గంటకు ఆలయ అర్చకుల చేతుల మీదుగా మహా మంగళహారతిని అందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త కృష్ణారెడ్డి, అన్నదాన కమిటీ ఛైర్మన్ సత్యరంగయ్య, అర్చకులు పాల్గొన్నారు.

టీటీ టేబుల్ వితరణ

అనంతపురం క్రీడలు, న్యూస్‌టుడే: పరిగి మండలం శాసనకోట జడ్పీ ఉన్నత పాఠశాలకు టీటీ టేబుల్ విరాళంగా అందించారు. జిల్లా టీటీ సంఘం ద్వారా టేబుల్‌ను వితరణ చేశారు. జిల్లా టీటీ సంఘం అధ్యక్షుడు డాక్టర్ అక్బర్‌సాహెబ్, కార్యదర్శి కేశవరెడ్డి, ఉపాధ్యక్షుడు మురళీధర్‌రావు చేతుల మీదుగా ఆదివారం అందజేశారు. పాఠశాలలో క్రీడాకారులున్నా సాధన కోసం ఒక్క టేబుల్ సదుపాయం లేదు. ఏడాది నుంచి టేబుల్ వితరణగా ఇవ్వాలని పాఠశాల హెచ్‌ఎం, పీడీలు విన్నవించగా టీటీ సంఘం స్పందించింది. ఈ సందర్భంగా డాక్టర్ అక్బర్‌సాహెబ్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలకు సైతం టేబుల్ టెన్నిస్ క్రీడను విస్తరించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. గతంలో ఉరవకొండ, కదిరి ప్రాంతాలకు కూడా టేబుళ్లు ఇచ్చిన విషయాన్ని గుర్తుచేశారు.



టీటీ టేబుల్ అందిస్తున్న అక్బర్‌సాహెబ్



పోషకాహారాన్ని వివరిస్తున్న డాక్టర్ కేశవులు



డబ్బాపాలతో అనర్థాలు..

గోడలపై ఆరోగ్య గని!

పిల్లల ఎదుగుదలలో ప్రతి అంశమూ కీలకమే. పాలు పట్టించటం నుంచి పోషకాహారం అందించటం వరకు చాలా జాగ్రత్తలు పాటించాలి. తల్లిపాలు అమృతంతో సమానం. బిడ్డ ఆరోగ్యం ఎదిగేందుకు, వ్యాధులబారి నుంచి రక్షణకు ఎంతగానో తోడ్పడుతాయి. ఆ విషయాన్ని చాలామంది తల్లులు విస్మరిస్తున్నారు. ఈ నేపథ్యంలో తల్లిపాల ప్రాధాన్యత, పోషకాహార ప్రాముఖ్యతను వివరించేందుకు హిందూపురం ప్రభుత్వాసుపత్రిలో మంచి ప్రయత్నం కొనసాగుతోంది. తల్లిపాల ఆవశ్యకత, పాలను పట్టించటం, డబ్బాపాలతో తలెత్తే అనర్థాలు, పిల్లల ఎదుగుదల, బిడ్డకు అందించాల్సిన పోషకాలు, తల్లులు పాటించాల్సిన నియమాలు తదితర అంశాలు అందరికీ అర్థమయ్యేరీతిలో గోడలపై చక్కగా చిత్రించారు. ఆస్పత్రి సూపరింటెండెంట్, బీపీఎన్ఐ(బ్రెస్ట్‌ఫీడింగ్ ప్రమోషన్ నెట్‌వర్క్ ఆఫ్ ఇండియా) తెలుగు రాష్ట్రాల ప్రతినిధి, జాతీయ కార్యవర్గసభ్యులు డాక్టర్ కేశవులు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా సుమారు 10 లక్షల మందికిపైగా చిన్నారులు పౌష్టికాహార లోపంతో చనిపోతున్నట్లు గణాంకాలు చెబుతున్నాయన్నారు. బిడ్డ పుట్టిన గంటలోపే తల్లిపాలు అందించాలన్నారు. ఆరు నెలల వరకు కేవలం తల్లిపాలు మాత్రమే పట్టించాలని అనంతరం అనుబంధ ఆహారం అందించాలన్నారు.

-చిత్రాలు: ఈనాడు, హిందూపురం.


తల్లిపాల ఆవశ్యకత తెలిపే చిత్రం


బిడ్డ ఎదుగుదల ఇలా...


పరిశోధనలకు ఉపకరించే పరికరాలు

సమాజహితమే లక్ష్యం

●అనంతలో నానో టెక్నాలజీ పరిశోధనలు
● ఉత్సాహం చూపుతున్న యువత

మొబైల్‌లో బ్యాటరీలు గతంలో పెద్దగా ఉండేవి. తాజాగా పరిమాణం తగ్గి చిన్నగా ఉన్నా ఛార్జింగ్ ఎక్కువ రోజులు వస్తోంది. ల్యాప్‌టాప్‌కు సరిపోయే బ్యాటరీ సామర్థ్యం సైతం చరవాణిలో నిల్వ ఉంటోంది. టెలివిజన్ గతంలో భారీగా ఉండేది. ప్రస్తుతం రూపుమారి అత్యాధునిక ఫీచర్లు కూడా సొంతం చేసుకుంది. ఇదంతా నానో టెక్నాలజీ మహిమే. ఈ పరిజ్ఞానం అన్ని రంగాల్లోకి ప్రవేశిస్తోంది. పరిమాణం తక్కువగా ఉన్నా అధిక సామర్థ్యం ఈ సాంకేతికత సొంతం. వివిధ రంగాల్లోని యంత్రాలు, పరికరాలు, ఉపకరణాలు, సేవల్లో దీని వినియోగం క్రమంగా పెరుగుతోంది. మరోవైపు ఈ రంగంలో పరిశోధనలు కూడా అధికమవుతున్నాయి. విశ్వవిద్యాలయాల్లోనూ ప్రత్యేక కోర్సులను అందుబాటులోకి తెస్తున్నారు. యువత కూడా ఉత్సాహం చూపుతున్నారు. సమాజహితానికి అవసరమయ్యే ప్రయోగాలు కొనసాగుతున్నాయి. అనంతలోని శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం, జేఎన్‌టీయూలో పరిశోధనలు సాగుతున్నాయి.

న్యూస్‌టుడే, జేఎన్‌టీయూ


కేంద్ర మానవ వనరుల విభాగానికి అనుసంధానంగా నడిచే శాస్త్రసాంకేతిక విభాగం(డీఎస్‌టీ) నానోటెక్నాలజీపై పరిశోధనలకు రూ.20 కోట్లు నుంచి రూ.120 కోట్ల వరకు నిధులు సమకూర్చుతోంది. సరికొత్త సాంకేతికతపై విశ్వవిద్యాలయాల్లో పరిశోధనలు పెంచాలన్న ఉద్దేశంతోనే నిధులను భారీగా అందిస్తున్నారు. నానో టెక్నాలజీ అన్ని బ్రాంచ్‌ల్లో మిళితమైంది. తాజాగా విశ్వవిద్యాలయాల్లో అత్యధికంగా దానిపైనే పరిశోధనలు సాగుతున్నాయంటే ఆ సాంకేతికత ప్రాధాన్యతను ఇట్టే అర్థం చేసుకోవచ్చు.

పరిశోధనలకు అనువుగా...

అనంతపురం జేఎన్‌టీయూలోని కెమికల్ ఇంజినీరింగ్‌లో నానోటెక్నాలజీపై పరిశోధనలు సాగుతున్నాయి. ప్రకృతిలో సహజసిద్ధంగా లభించే వాటితో విశ్లేషణాత్మక ప్రయోగాలు చేస్తున్నారు. చెట్ల ఆకులు, పూలు నుంచి వచ్చిన రసాయనాలు సహజసిద్ధంగా ఉంటాయి. వాటిని వైద్య రంగంలో ఉపయోగించడానికి అనువుగా ప్రయోగాలు సాగిస్తున్నారు. రసాయనాల నుంచికాక ఔషధ మొక్కల నుంచి చేయడం ద్వారా ఇతర రుగ్మతలు తలెత్తవు. నీటి నుంచి హైడ్రోజన్‌ని విభజించి ఆ ఇంధనంతో వాహనాలు నడపాలన్న యోచనతో ముందడుగు వేస్తున్నారు. అతి సూక్ష్మమైన అంశాల పరిశోధనలకు ప్రత్యేకమైన పరికరాలు తప్పనిసరి. ఈ క్రమంలో యూజీసీ 12వ ఆర్థిక ప్రణాళిక ద్వారా రూ.64 లక్షలతో అధునాతనమైన 'ఎక్స్‌రే డైఫ్యాక్షన్ యూనిట్'ను అందుబాటులోకి తెచ్చారు. తద్వారా ఏదైనా పౌడర్‌కు సంబంధించిన రసాయనాలు, వాటి నిర్మాణాలను కేవలం గంటలోపే తెలుసుకొనే అవకాశం ఏర్పడింది. ఏ తరహా నమూనాలైనా వాటి ప్రయోజనాలపై వేగవంతంగా అంచనాకు రావొచ్చు.


జేఎన్‌టీయూలో ప్రత్యేక కోర్సు

అనంతపురం జేఎన్‌టీయూలో నానో టెక్నాలజీని యువతకు మరింత చేరువ చేయాలనే ఉద్దేశంతో కెమికల్ ఇంజినీరింగ్‌లో ప్రత్యేక కోర్సు ప్రవేశపెట్టారు. ఎంటెక్ నానోటెక్నాలజీ పేరిట కోర్సును అందిస్తున్నారు. ఇంజినీరింగ్‌లోని అన్ని బ్రాంచ్‌ల విద్యార్థులు చేరేందుకు అవకాశం ఉంది. ప్రాజెక్టుకు విభిన్న అంశాలను ఎంచుకునే వీలుంది. ఇందులోనే పరిశోధనలు మరింత ముందుకు తీసుకెళ్లడానికి పీహెచ్‌డీకి కూడా అవకాశం ఉంది. గతంలో కేవలం ఐఐటీ, ఎన్ఐటీల్లో మాత్రమే ఉండగా తాజాగా అనంతపురం జేఎన్‌టీయూలో అందుబాటులోకి వచ్చింది.



వాతావరణ అధ్యయనంపై...

ఎస్కేయూలోని భౌతికశాస్త్ర విభాగంలో భూమి ఉపరితలంపై ఉండే వాతావరణ పరిస్థితులను అధ్యయనం చేయడానికి పలు రకాల ప్రయోగ పరికరాలు అందుబాటులో ఉన్నాయి. అతి సూక్ష్మమైన ధూళికణాలు, తక్కువ వ్యాసంలో ఉన్న గాలితుంపర్లను గుర్తించేందుకు ఎథోలోమీటర్‌ను ఉపయోగిస్తారు. ఈ పరికరంలో తెల్లనికాగితం ఉంచితే కొద్ది గంటల తర్వాత మొత్తం నల్లగా మారిపోతుంది. నానో టెక్నాలజీ ద్వారా అందులో అతిసూక్ష్మమైన ధూళికణాలు ఏ మేరకు ఉన్నాయో గుర్తించి అంచనాకు రావొచ్చు. వాతావరణంలో మార్పుల అధ్యయనానికి నూతన సాంకేతికత దోహదపడుతుందని యూజీసీ గౌరవ ఆచార్యులు రామకృష్ణారెడ్డి, డాక్టర్ రామగోపాల్ వెల్లడించారు.



నానో నమూనా

వృథానీటిపై అధ్యయనం

ఎంటెక్ కెమికల్ ఇంజినీరింగ్ ద్వితీయ సంవత్సరం చదువుతున్నాం. ప్రాజెక్టులో భాగంగా పరిశ్రమల్లో వృథా నీటిపై అధ్యయనం చేస్తున్నాం. నానో టెక్నాలజీని ఉపయోగించి నీటి రంగును మార్చు చేసి యథావిధిగా ఉంచవచ్చు. ఎలక్ట్రో కెమిస్ట్రీ పద్ధతులతో ఇది సాధ్యమవుతుంది. సరికొత్త సాంకేతిక పరిజ్ఞానం కావడంతో ఈ ప్రాజెక్టును ఎంపిక చేసుకున్నాం.

-పూజశ్రీ, విష్ణుప్రియ



విదేశాల్లో అవకాశాలు



పాలిమర్ సైన్సు అండ్ టెక్నాలజీ విభాగంలో నానోటెక్నాలజీ పరిశోధనలు సాగుతున్నాయి. ఇందులో విద్యార్థులకు నానో టెక్నాలజీపైనే ఎక్కువగా పాఠ్యాంశం మిళితం చేశారు. డయాలసిస్, నీటిశుద్ధి విధానంలో నానో పాలిమర్లు ఉపయోగించి అతి సూక్ష్మమైన క్రిములను తొలగించవచ్చు. నానో పాలిమర్లపై పరిశోధనలతో పలువురు విద్యార్థులు విదేశాల్లో ఫెలోషిప్పులకు ఎంపికయ్యారు. తాజాగా 8 మంది విద్యార్థులు పీహెచ్‌డీ పరిశోధనలు చేస్తున్నారని యూజీసీ బీఎస్ఆర్ ఫ్యాకల్టీ ఆచార్య చౌడోజీరావు వెల్లడించారు.

ఉజ్వల భవిత

నానో టెక్నాలజీ పరిశోధనలు, ఉపాధి అవకాశాల్లో ఇంజినీరింగ్ యువతకు మరింత ఉపయుక్తంగా నిలుస్తుంది. ఐఐటీ కాన్పూర్‌లో నానోటెక్నాలజీపై పీహెచ్‌డీ పూర్తి చేశాను. ఏదైనా వస్తువు పరిమాణాన్ని తగ్గించి నానో ద్వారా సామర్థ్యం పెంచడం అన్నది తాజాగా ప్రాధాన్యత సంతరించుకుంది. యువత ఈ అంశంలో పరిశోధనలు చేస్తే ఉజ్వల భవిత ఉంటుంది.



-దినేష్ శంకర్‌రెడ్డి, జేఎన్‌టీయూ

అన్ని రంగాల్లోనూ...

భవిష్యత్తులో నానో టెక్నాలజీకి మరింత ప్రాధాన్యం పెరగనుంది. అన్ని రంగాల్లోనూ దీనిని ఉపయోగించే దిశగా పరిశోధనలు సాగుతున్నాయి. కాంక్రీట్, సౌర విద్యుదుత్పత్తిలోనూ ఈ సాంకేతికత వాడకాన్ని పరిశీలిస్తున్నాము. సమాజానికి మరింత ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం అందివ్వాలన్నదే ధ్యేయం.



- హరినాథ్‌రెడ్డి, మనీష్, ఎంటెక్

యువత తరగతి గదిలో చదువుకే పరిమితమవక సేవారంగంవైపు కూడా అడుగులు వేస్తున్నారు. సమాజశ్రేయస్సుకు తమవంతు ప్రయత్నం చేస్తున్నారు. ఇందులో భాగంగా పోలీసులకు చేదోడు వాదోడుగా ఉంటున్నారు. వారికి సంబంధించిన విధుల్లో భాగస్వాములవుతున్నారు. తద్వారా ఇతరులకూ ఆదర్శంగా నిలుస్తున్నారు. భవిష్యత్తులో మరిన్ని అవకాశాలు అందుకునేందుకు మార్గం సుగమం చేసుకుంటున్నారు.

- న్యూస్‌టుడే, మడకశిర గ్రామీణం


శిక్షణ ఇస్తున్న సీఐ, ఎస్సై

యువ రక్షకులు

పోలీసు విధుల్లో విద్యార్థులు
ట్రాఫిక్ నియంత్రణకు సహకారం

కళాశాలలు, బస్టాండు వద్ద సిబ్బంది తక్కువగా ఉన్నారని, రోడ్డు నియమాలు పాటించడంలో ప్రజలు సహకరించాలని మడకశిర సీఐ శుభకుమార్ తరచూ పట్టణవాసులను కోరేవారు. ఈ నేపథ్యంలో స్థానిక ఎస్వైటీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థులు కొందరు 'పోలీసు సేవలో యువత' అనే నినాదంతో ముందుకొచ్చారు. తరగతులు ముగిశాక పోలీసులు నిర్వహించే పలు విధుల్లో పాల్పంచుకుంటున్నారు.

ప్రత్యేక శిక్షణ...

మడకశిర నియోజకవర్గంలో ఐదు ఠాణాలు న్నాయి. ఇందులో 126 మంది సిబ్బందికిగాను కేవలం 56 మంది మాత్రమే ఉన్నారు. వారిలో కొందరు బందోబస్తు, కోర్టు తదితర విధులపై ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సి ఉంటుంది. సిబ్బంది చాలా తక్కువగా ఉండటంతో విధి నిర్వహణ కష్టతరంగా మారింది. మరోవైపు మడకశిరలో అంబేడ్కర్ కూడలి, రాజీవ్‌గాంధీ కూడలి, వాల్మీకి కూడలి, అమరాపురం కూడలిలో వాహనాల రద్దీ రోజురోజుకు పెరిగిపోతోంది. చోదకులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఉదయం, సాయంత్రం వేళల్లో ఇక్కట్లు మరింత అధికమవుతున్నాయి. ఇది గుర్తించిన యువత పోలీసుల పిలుపు మేరకు ముందుకొచ్చారు. ట్రాఫిక్ నియంత్రణ, రాత్రివేళల్లో గస్తీ నిర్వహణకు సంసిద్ధత వ్యక్తం చేశారు. సీఐ శుభకుమార్ ఆ విద్యార్థులకు మూడురోజుల పాటు సిబ్బందితో ప్రత్యేక శిక్షణ ఇప్పించారు. రాకపోకలకు సమస్యలు ఎదురవకుండా చూడటం, గస్తీపై అవగాహన కల్పించారు. ప్రత్యేకంగా తయారు చేసిన బ్యాడ్జీలను అందించారు. ప్రస్తుతం సాయంత్రం వేళల్లో ఆ యువకులు ప్రధాన కూడళ్లలో ఇద్దరు చొప్పున ట్రాఫిక్ విధులు నిర్వర్తిస్తున్నారు.

పోలీసు వ్యవస్థపై అవగాహన

పోలీసు ఉద్యోగం చేయాలన్నదే నా ఆశయం. ఎస్వైటీఆర్ డిగ్రీ కళాశాలలో బీకాం చివరి సంవత్సరం చదువుతున్నాను. ఎన్ఎస్ఎస్ విభాగంలో చేరాను. పోలీసు విధుల్లో పాల్పంచుకుంటున్నాను. ఆ వ్యవస్థపై అవగాహన పెంచుకుంటున్నాను. ఇది పోలీసుశాఖలో చేరడానికి మరింత ఉపయోగకరంగా ఉంటుందని నా ఆలోచన.



- ఆనంద్, విద్యార్థి

సేవ చేయాలనుకున్నాం

ఎస్వైటీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బీకాం చివరి సంవత్సరం చదువుతున్నాను. ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యార్థుల సమస్యలు పరిష్కారానికి ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించాము. ప్రస్తుతం పోలీసు విధులు నిర్వహించడానికి సీఐ శుభకుమార్ అవకాశం కల్పించారు. కళాశాల అనంతరం పోలీసులతో కలిసి ట్రాఫిక్ నియంత్రణలో పాల్పంచుకుంటున్నాము. పోలీసు విధులు నిర్వహించడం నాకు చాలా ఆనందంగా ఉంది.



- వసీమ్, విద్యార్థి

ఇబ్బందులు గుర్తించాం

నియోజకవర్గంలో రోజూ పోలీసులు పడుతున్న ఇబ్బందులు గుర్తించాము. పోలీసులకు సహకరించాలని సీఐ, ఎస్సై లింగన్న పలుసార్లు విద్యార్థి సంఘాలను కోరారు. ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘంలో పనిచేస్తున్న కొందరు డిగ్రీ కళాశాల విద్యార్థులను ఎంపిక చేశాము. విద్యార్థులకు సేవాభావం అలవడటంతోపాటు పోలీసు విధులు, వ్యవస్థపై అవగాహన కలుగుతుంది. తద్వారా భవిష్యత్తులో మంచి అవకాశాలు లభిస్తాయి. ఇది ఇలాగే కొనసాగాలని కోరుకుంటున్నా.



- ఉమేష్‌నాయక్, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు

రక్షణశాఖలో చేరడానికి తర్ఫీదు

సేవాభావంతో పోలీసు విధులు నిర్వహించడానికి వచ్చిన యువతకు రక్షణశాఖలో చేరేందుకు శిక్షణ ఇస్తాము. రోజూ ఉదయం సిబ్బందితో ఆ యువకులను మైదానానికి తీసుకెళ్లి పలు అంశాల్లో తర్ఫీదు అందిస్తాము. ప్రత్యేక తరగతులు నిర్వహించి ఆర్మీ, పోలీసుశాఖలో చేరడానికి అవసరమయ్యే మెలకువలు నేర్పుతాము. జిల్లాలో మడకశిర నియోజకవర్గంలో పోలీసు సిబ్బంది చాలా తక్కువగా ఉండటంతో విధులు నిర్వహించడానికి ఇబ్బందులు ఎదురవుతున్నాయి. రోజూ రోడ్డు నియమాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నా ట్రాఫిక్ నియంత్రణ కష్టతరంగా మారుతోంది. ఈ నేపథ్యంలో యువకులు ముందుకురావటం అభినందనీయం. మరింతమంది వారిని ఆదర్శంగా తీసుకోవాలి. **- శుభకుమార్, సీఐ, మడకశిర**




పాల్తూరు ఉన్నత పాఠశాలలో పచ్చదనం

నిస్వార్థ సేవ

▢ విద్యార్థులకు చేయూత
▢ పర్యావరణ పరిరక్షణకు కృషి

న్యూస్‌టుడే, విడపనకల్లు

వారంతా వివిధ రంగాల్లో పనిచేస్తున్నారు. సమాజసేవకు ఒక్కటయ్యారు. తమవంతు బాధ్యతగా పలురకాల కార్యక్రమాలు చేపడుతున్నారు. ఉరవకొండ, వజ్రకరూరు, విడపనకల్లు మండలాల్లో ప్రభుత్వ, ప్రైవేటురంగాల్లో పని చేస్తున్న ఉద్యోగులు, ఉపాధ్యాయులు, వైద్యులు, పోలీసులు, వ్యాపారులు, రైతులు...ఇలా అన్ని రంగాలకు చెందినవారు వందమంది వరకు నిస్వార్థ సేవాసంస్థను ప్రారంభించారు. పర్యావరణ పరిరక్షణ, సంపూర్ణ ఆరోగ్యం- అభివృద్ధి, సామాజిక బాధ్యత-చైతన్యం అంశాలపై కృషి చేస్తున్నారు. సంస్థ 2013 మార్చి 10న ప్రారంభమైంది. నాలుగేళ్లుగా వివిధ సామాజిక సేవా కార్యక్రమాల్లో పాల్పంచుకుంటున్నారు.


పాఠశాలలో నీటి కుంట

ప్రతినెలా సమావేశమై...

ప్రతినెలా మొదటి ఆదివారం సభ్యులందరూ సమావేశమవుతారు. ఎక్కడెక్కడ ఏఏ పనులు చేపట్టాలో నిర్ణయించుకుంటారు. ఆయా కాలాలకు అనుగుణంగా కార్యక్రమాలు రూపొందించుకుంటారు. పాల్తూరు గ్రామంలో మొక్కలు పెంచాలని కమిటీ సభ్యులందరూ కలిసి ఇటీవల ప్రజలకు అవగాహన కల్పించారు. వెయ్యి మొక్కలు కూడా పంపిణీ చేయించారు. ప్రస్తుతం పెద్దకొట్టాలపల్లి ఉన్నత పాఠశాలలో పని చేస్తున్న ఉపాధ్యాయుడు చంద్రశేఖర్ మూడేళ్ల కిందట పాల్తూరు ఉన్నత పాఠశాలలో పని చేస్తున్న సమయంలో నిస్వార్థ కమిటీ సభ్యుడిగా క్రీడా మైదానంలో అందరి సహకారంతో 400 మొక్కలు నాటించారు. వాటి సంరక్షణ బాధ్యత తీసుకున్నారు. ఇప్పుడు ఆ పాఠశాలలో పచ్చని చెట్లతో ఆహ్లాదకరమైన వాతావరణం కనిపిస్తోంది. చిట్టీలను పాడుకొని సేవా కార్యక్రమాలకు వెచ్చిస్తున్నారు.

పైచదువులపై అవగాహన

తల్లిదండ్రులు లేని పేద విద్యార్థులు, అనాథ వృద్ధులు 200 మందికి దుస్తులు పంపిణీ చేశారు. పదో తరగతి తర్వాత ఏ కోర్సులవైపు వెళ్లాలో అవగాహన కల్పిస్తున్నారు. ఇప్పటివరకు 1500 మంది విద్యార్థులకు పాలిటెక్నిక్, ఏపీఆర్‌జేసీ, ఆర్డీటీ నిర్వహించిన ప్రవేశపరీక్షలకు శిక్షణ ఇచ్చారు. పచ్చనిచెట్లు నరకకూడదని, చెట్లు పెంచాలని యువతకు అవగాహన కల్పిస్తున్నారు. సంపూర్ణ ఆరోగ్యంలో భాగంగా యోగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. వినాయకచవితి సమయంలో మట్టి గణపతి విగ్రహాలపై చైతన్యపరుస్తున్నారు.

అందరి సహకారంతో...

నిస్వార్థ సేవాసంస్థలో సభ్యులందరి సహకారంతో వివిధ కార్యక్రమాలు చేపడుతున్నాం. పర్యావరణం, సంపూర్ణ ఆరోగ్యం, సామాజిక బాధ్యతకు సంబంధించిన కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం. ఇవి నిరంతరం కొనసాగిస్తాం. భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతాం.



- చంద్రశేఖర్, ఉపాధ్యాయుడు


పేద విద్యార్థులకు దుస్తుల పంపిణీ

సాగు చేయని రైతులకే ప్రత్యామ్నాయ విత్తనం

జిల్లా వ్యవసాయం, న్యూస్‌టుడే : ఖరీఫ్‌లో వేరుసెనగ, ఇతర పంటలు వేసుకుని, పంటల వివరాలు ఈ-పంట నమోదులో భాగంగా రైతులు సాగు చేసిన పంటలన్నింటిని చిత్రాలను తీయించాం. అవన్నీ ఆన్‌లైన్‌లో నమోదయ్యాయి. పంట వేసుకున్న రైతులకు ఎట్టి పరిస్థితుల్లో ప్రత్యామ్నాయ విత్తనాలు ఇవ్వబోమని వ్యవసాయ సంయుక్త సంచాలకుడు శ్రీరామ్మూర్తి తెలిపారు. ఇంకా పంట సాగు చేయకుండా భూములు బీళ్లుగా ఉంచుకున్న రైతులకు మాత్రమే ప్రత్యామ్నాయ విత్తనాలను సరఫరా చేస్తామన్నారు. ప్రతి రైతు వేలిముద్రలు తీసుకుని పంపిణీ చేస్తున్నామని చెప్పారు. రైతులంతా సహకరించాలని జేడీఏ కోరారు. ప్రకటించిన గ్రామాల రైతులు మాత్రమే వచ్చి తీసుకోవాలన్నారు. ఆధార్, పట్టాదారు పాసుపుస్తకం తప్పనిసరిగా తీసుకురావాలన్నారు. పాసుపుస్తకం ఉన్న రైతు లేకుంటే రేషన్‌కార్డులో ఉన్న కుటుంబ సభ్యులు ఎవరో ఒకరు వస్తే సరిపోతుందన్నారు. అర్హులైన రైతులందరికీ విత్తనాలు పంపిణీ చేస్తామని, ఒక్కోసారి సర్వర్ సంకేతాలు అందక ఇబ్బందులు తలెత్తుతాయని అలాంటి సమయంలో సహకరించాలని కోరారు..

సరిపడా నిల్వలున్నాయి

జిల్లాలోని 63 మండలాల్లో అన్ని రకాల విత్తనాలను సిద్ధంగా ఉంచామని ఏపీసీడ్స్ జిల్లా మేనేజర్ రెడ్డప్పరెడ్డి తెలిపారు. ప్రత్యామ్నాయ రకాలు మొత్తం 1,00,267 కింటాళ్లు సిద్ధంగా ఉన్నాయన్నారు. జొన్నలు 593.30 క్వింటాళ్లు, సజ్జ 409 క్వింటాళ్లు, కొర్రలు 237.50 కింటాళ్లు, పెసర 1319 క్వింటాళ్లు, ఉలవలు 2,015 క్వింటాళ్లు, అలసంద 384 క్వింటాళ్లు, చిక్కుడు 166 క్వింటాళ్లు, కంది 1378 క్వింటాళ్లు నవధాన్యాలు 93,044 కిట్లు, మొక్కజొన్న 754 క్వింటాళ్లు విత్తనాలు సిద్ధంగా ఉన్నామని డీఎం చెప్పారు.

ఈటీవీలో ఈనాడు

ఉదయం

05-45: స్పెషల్ ఆరాధన, 06-30: అన్నదాత, 07-00: ఈటీవీ న్యూస్, 07-30: శుభమస్తు: శ్రీ మహాలక్ష్మి అనుగ్రహం కోసం పోలాల అమావాస్యరోజు ఏం చేయాలి? ఇంట్లో పూజించే విగ్రహాల ఎత్తు ఎంత ఉండాలి? 08-30: టాలీవుడ్ టైమ్, 09-00: ఈనాడు సినిమా: ఆమె (శ్రీకాంత్, ఊహ).

మధ్యాహ్నం

12-00: స్పెషల్ అభి'రుచి': ఘుమఘుమలు 'పుదీనా వాంగీబాత్', మీచేతివంట 'మునగాకు జీడిపప్పువేపుడు', 'పాలకూరపచ్చడి', జస్ట్ ఎమినిట్ 'ఉప్మాబోండా' తయారు చేసే విధానం. ఇంటింటి వంటింటి చిట్కాలు.., 01-00: స్టార్ మహిళ (మెగా గేమ్ షో), 02-00: అభిషేకం (డైలీ సీరియల్), 02-30: అత్తారింటికి దారేది (డైలీ సీరియల్), 03-00: సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు (విధి 2) (డైలీ సీరియల్), 03-30: ఆడదే ఆధారం (డైలీ సీరియల్).

సాయంత్రం

04-00:వసంతం(డైలీ సీరియల్), 04-30: ఢీ 10 (సుప్రీండాన్స్‌షో) (రిపీట్), 06-00: శ్రీభాగవతం (భక్తిరసాత్మక దృశ్యకావ్యం) (డైలీ సీరియల్), 06-30: ఒకరికి ఒకరు (డైలీ సీరియల్).

రాత్రి

07-00: సావిత్రి (డైలీ సీరియల్), 07-30: మనసు మమత (డైలీ సీరియల్), 08-00: స్వాతి చినుకులు (డైలీ సీరియల్), 08-30: నా పేరు మీనాక్షి (డైలీ సీరియల్), 09-00: ఈటీవీ న్యూస్, 09-30: ఆలీతో సరదాగా: క్రియేటివ్ డైరెక్టర్ కృష్ణవంశీతో.., 10-30: సినీవారం: (స్పెషల్ ప్రోగ్రాం).

ఈటీవీ ప్లస్

ఉదయం 11:00 కిక్ రిపీట్
మధ్యాహ్నం 12:00జబర్దస్త్ రిమిక్స్
01:00 మైకేల్ మదన్ కామరాజు రిపీట్
01:15 ది బ్రేకప్ కన్సల్టెంట్ రిపీట్
01:30 పటాస్ రిపీట్
02:00 అల్లరే అల్లరి రిపీట్
02:30 సరదాగా కాసేపు రిపీట్
03:00 తారక్ మామా అయ్యో రామ రిపీట్
03:30 హంగామా రిపీట్
సాయంత్రం
04:30 నా షో నా ఇష్టం
05:00 జిల్ జిల్ జిగా
06:00 అమృతం రిపీట్
06:30 ఎక్స్‌ప్రెస్ రాజా
రాత్రి
07:30 తారక్ మామా అయ్యోరామ
08:00 ఈ-జంక్షన్
09:00 పటాస్
09:30 అల్లరే అల్లరి
10:00 సరదాగా కాసేపు
10:30 తారక్ మామా అయ్యో రామ రిపీట్
11:00 పటాస్ రిపీట్
11:30 ఎక్స్‌ప్రెస్ రాజా రిపీట్

ఈటీవీ లైఫ్

- ★ మానస (ఉ.6:00, సా. 6.00, రా. 11.00)
- ★ డా.ఈటీవీ – (ఉ.6:30, 11:00, మ. 3:30, సా. 7:30)
- ★ యోగమంత్ర (ఉ.7:00, సా.5:30, రా. 11:30)
- ★ గెట్‌సెట్‌ఫిట్ (ఉ.7:30, సా.5:00, రా. 10:30)
- ★ అమృతం (ఉ.8:00, మ.12:30, రా. 8:00)
- ★ హెల్దీ & టేస్టీ – (ఉ.8:30, మ.01:00, రా. 8:30)
- ★ ఆరోగ్యమస్తు (ఉ.9:00, మ.03:00, సా. 4:00, రా. 9:00)
- ★ ఆయుష్ (ఉ.9:30)
- ★ లైఫ్ ఈజ్ బ్యూటిఫుల్ (ఉ.10:00)
- ★ అందరికి ఆరోగ్యం (ఉ.10:30)
- ★ విహారి (మ.12:00, సా. 6:30, రా. 10:00)
- ★ హెల్దీ డయాబెటిక్ - (మ.1:30)
- ★ జీవనరేఖ – విమెన్స్ హెల్త్ (మ. 2:00, రా. 7:00)
- ★ బాడీ మైండ్ & సోల్– అంతరంగం (మ. 2:30, రా. 9:30)

ఈటీవీ సినిమా

ఉదయం: 6-00: మధురిమలు, 7-00: సన్‌రైజ్ సినిమా: బందీ (కృష్ణంరాజు విజయశాంతి), 10-00: మార్నింగ్ షో: గృహప్రవేశం (ఎల్.వి.ప్రసాద్, భానుమతి), మధ్యాహ్నం: 1-00: మాట్నీ: సందడే సందడి (జగపతిబాబు, శ్రీకాంత్), సాయంత్రం: 4-00: ఈవినింగ్ షో: ఇందు (ప్రభుదేవా, రోజా), రాత్రి: 7-00: ఫస్ట్‌షో: పెద్దక్కయ్య (హరనాథ్, కృష్ణకుమారి), 10-00: సెకండ్‌షో: అసెంబ్లీ గూండా (దేవరాజ్, అరుంధతినాగ్).

ఈటీవీ అభిరుచి

ఉ.6.00: బ్రేక్ ఫాస్ట్ షో - చికెన్ మసాలా ఇడ్లీ సాండ్విచ్ & హార్స్‌గ్రామ్ ఫ్రైడ్ రైస్, ఉ.8.00, రా.9:00: బ్రేక్ ఫాస్ట్ షో – స్పినాచ్ & చీజ్ స్టఫ్ట్ క్రిప్స్ & తెలగపిండి రవ్వ పులిహోర, ఉ.9:30: వావ్ ఏమి రుచి – అఖిడీ టుకో అష్యక్ & బోహేమనియన్ డ్రెస్సింగ్, ఉ.10.00: పిండివంటలు, ప్రసాదాలు – జీలు & చిలకడదుంప గులాబ్ జామ్, ఉ.11.00: గోరు ముద్దలు – ఆఫ్రికాట్ చికెన్ బ్రౌన్ రైస్, ఉ.11.15, రా.8:30: డైట్ మెనూ – ఫ్రూటీ ఓట్స్, ఉ.11.30, రా.8:00: బాబాయ్ హోటల్ - పెసరట్టు ఉప్మా & అల్లం పచ్చడి, మ.12.00: టేస్ట్ ఆఫ్ ఇండియా - సార్సో బాత్ ఇర్షాన్ మచ్ (బెంగాలీ క్యూసైన్), మ.12.15, రా.10:15: మమ్మీస్ కిచెన్ – ఓట్స్ మసాల పూరీ, మ.12.30, రా.8.45: "కౌ అండ్ కాఫ్" సూపర్ చెఫ్ - ఘీ ఆనియన్ ఎగ్ ఫ్రైడ్ రైస్, మ.12.45, సా.6.15: సూప్స్ & స్టార్టర్స్ - డ్రమ్ స్టిక్ లీఫ్ & హార్స్ గ్రామ్ సూప్, మ.1.00, రా.7.00: వావ్ ఏమి రుచి – గ్రిల్డ్ ప్రాన్స్ విత్ యుజు సాస్ (జపాన్ క్యూసైన్), మ.1.30, రా.10.00: చట్‌పట్ (అత్తమ్మ రుచుల స్పెషల్) - ఆ కాకరకాయ పుల్ల బెల్లం పెట్టిన కూర, మ.1.45, రా.7.30: ట్రెండీ ట్రీట్స్ – ఛాక్లెట్ కప్ కేక్ & ఫిష్ ఫింగర్స్, మ.2.15, రా.10.30: ఛెఫ్స్ స్పెషల్ – బీన్స్ ఉసిలి, మ.2.30, సా.6.00: చోటా షెఫ్ – సాబూదాన చుడ్వా, మ.2.45, రా.10.45: జిల్ – నట్టీ క్యారెట్ స్మూతీ & సిట్రస్ మింట్ ఫిజ్, మ.3.00: ఛాయ్ బిస్కెట్ – కాల్ జోన్స్ & ఛాక్లెట్ ఆల్మండ్ కాఫీ, మ.3.15: సూప్స్ & స్టార్టర్స్ - ఎగ్ డ్రాప్ సూప్.

ఈటీవీ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 ప్రార్థనా సమయం, 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360^{0}, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 సుఖీభవ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతీ, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 కమర్షియల్ స్లాట్, 01-00 ఈటీవీ 360^{0}, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 సుఖీభవ: **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 తీర్థయాత్ర: **శ్రీ భోగేశ్వర స్వామి ఆలయం, పామిడి, అనంతపురం జిల్లా**, 05-00 ఘంటారావం, 05-30 అంతర్యామి, 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360^{0}, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్)

ఈటీవీ తెలంగాణ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 యువ (రిపీట్), 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360^{0}, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 ఈటీవీ టాకీస్, 10-00 ఘంటారావం, 10-30 సుఖీభవ, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతీ!, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 ప్రత్యేక వాణిజ్య కార్యక్రమం, 01-00 ఈటీవీ 360^{0}, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 తీర్థయాత్ర: **శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయం, కందూరు మహబూబ్‌నగర్ జిల్లా**, **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 సుఖీభవ, 05-00 ఘంటారావం, 05-30 అంతర్యామి, 06-00 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360^{0}, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్).

ఏ ఛానల్లో ఏముంది.. 21-08-2017

TTD — **ఉదయం:** 05-30 సుప్రభాత వైభవం, 06-30 శుభోదయం + నిత్య పూజలివిగో, 07-00 విష్ణు సహస్రనామ స్తోత్రం, 07-30 శ్రీవారిసేవలు (తోమాలసేవ), 08-00 శతమానం భవతి, 08-30 పూజకు వేళాయే - శివుడు, 09-00 ఆధ్యాత్మిక విశేషాలు, 09-30 భక్తిగీత మాలిక, 10-00 ఆధ్యాత్మిక విశేషగలు - కన్నడ, 10-30 లైవ్ పద్మావతి అమ్మవారి కల్యాణం - తిరుచానూరు, 11-30 ప్రత్యేక వార్తలు - ఆముక్తమాల్యద, **మధ్యాహ్నం:** 12-00 లైవ్ కల్యాణోత్సవం, 01-00 ఆధ్యాత్మిక విశేషాలు, 01-30 విష్ణు సహస్ర నామామృతం, 02-00 లైవ్ ఆర్జిత బ్రహ్మోత్సవం, 02-30 లైవ్ వసంతోత్సవం, 03-00 పంచభూత లింగాలు, 03-30 విష్ణుపురాణం, **సాయంత్రం:** 04-30 క్షేత్ర దర్శిని, 05-00 లైవ్ ఎస్.డి. సేవ - తిరుమల + ప్రత్యేక వార్తలు, అళ్వార్ శ్రీసూక్తి, 06-00 లైవ్ నాదనీరాజనం - తిరుమల, **రాత్రి:** 07-30 లైవ్ ఘంటానాదం + శ్రీనివాసగద్యం + శివపంచాక్షరి + లింగాష్టకం, 08-00 భక్తిచైతన్యం, 08-30 ధర్మసోపానాలు - శ్రీ చాగంటి, 09-00 ఆలయ దర్శనం - మహారాష్ట్ర, 09-30 దేవిసప్తసతి - శ్రీసామవేదం, 10-00 ఆధ్యాత్మిక విశేషాలు, 10-30 మహాభారతం - అనుశాసనికపర్వం.

భక్తి TV — **ఉదయం:** 06-00 శ్రీ శివ సహస్రం, 06-30 నమకంచమకం, 07-00 అర్చన, 07-30 శ్రావణలక్ష్మీ నమోస్తుతే, 08-00 పుణ్యక్షేత్రం, 08-30 శ్రావణసోమవార వైభవం (లైవ్), 09-00 సంపూర్ణ రామాయణం, 11-00 ధర్మసందేహాలు, **సాయంత్రం:** 04-30 పుణ్యక్షేత్రం, 05-00 శివస్తోత్రం, 05-30 శ్రీశివసహస్రం, 06-00 నమకంచమకం, **రాత్రి:** 07-00 భక్తివిశేషాలు, 07-30 అమృతకలశం, 08-00 పరిహారం, 08-30 రామాయణ తరంగిణి, 09-00 లక్ష్మీ కటాక్షం, 09-30 లక్ష్మీ వైభవం, 10-00 ధర్మసందేహాలు, 10-30 భక్తివిశేషాలు.

Zee తెలుగు — **ఉదయం:** 07-30 ఓంకారం, 08-00 సినిమా: కృష్ణ, 11-00 కామెడి ఖిలాడీలు రిపీట్, **మధ్యాహ్నం:** 12-00 గోల్డ్‌రష్, 01-00 బతుకు జట్కాబండి, 02-00 గృహప్రవేశం, 02-30 నా కోడలు బంగారం, 03-00 సూర్యవంశం రిపీట్, 03-30 వారెవా, **సాయంత్రం:** 04-00 కామెడి ఖిలాడీలు, 05-00 జై కృష్ణా ముకుంద మురారి, 05-30 కుంకుమభాగ్య, 06-00 పక్కింటి అమ్మాయి, 06-30 రామా సీతా.., **రాత్రి:** 07-00 అమెరికా అమ్మాయి, 07-30 ముద్ద మందారం, 08-00 దట్ ఈజ్ మహాలక్ష్మీ, 08-30 పున్నాగ, 09-00 కళ్యాణ వైభోగం, 09-30 ముత్యాల ముగ్గు, 10-00 సూర్యవంశం, 10-30 ఇన్‌స్పెక్టర్ కిరణ్, 11-00 సినిమా: రాక్షసుడు.

maa — **ఉదయం:** 06-30 సిల్వర్ స్క్రీన్, 07-00 మహాభారతం, 08-00 రాశి ఫలాలు, 08-30 శ్రీవినాయక చరితం, 09-00 సినిమా: బన్ని, **మధ్యాహ్నం:** 12-00 కోడలా కోడలా కొడుకు పెళ్లామా, 12-30 చిన్నారి పెళ్లికూతురు, 01-00 కుంకుమపువ్వు, 01-30 బిగ్‌బాస్, 02-30 బిగ్‌బాస్ రిపీట్, **సాయంత్రం:** 04-00 బిగ్‌బాస్ రిపీట్, 05-30 ఓకె జాను, 06-00 ఉయ్యాలా జంపాలా, 06-30 చిన్నారి పెళ్లికూతురు, **రాత్రి:** 07-00 లక్ష్మీ కళ్యాణం, 07-30 అష్టాచమ్మా, 08-00 కోయిలమ్మ, 08-30 కుంకుమ పువ్వు, 09-00 మల్లీశ్వరి, 09-30 బిగ్‌బాస్, 10-30 బిగ్‌బాస్ రిపీట్.

GEMINI — **ఉదయం:** 06-00 టెలీ షాపింగ్, 07-00 సకలసిద్ధి, 07-30 అనుగ్రహం, 08-00 శ్రీ ఆంజనేయం రిపీట్, 08-30 నాటు వైద్యం, 09-00 సినిమా: రాజాబాబు, **మధ్యాహ్నం:** 12-00 నువ్వు నాకు నచ్చావు (రిపీట్) 12-30 చక్రవాకం, 01-00 నందిని (రిపీట్), 01-30 మొగలి రేకులు, 02-00 అమ్మ నేను ఓ అమ్మాయి, 02-30 నాగిని 2 (రిపీట్), 03-00 సినిమా: రైడ్, **సాయంత్రం:** 06-00 ప్రతిఘటన, 06-30 శ్రీ ఆంజనేయం, **రాత్రి:** 07-00 నాతిచరామి, 07-30 నాగిని 2, 08-00 నువ్వునాకు నచ్చావ్, 08-30 శనీశ్వరుని దివ్య చరిత్ర, 09-00 నందిని, 09-30 అగ్నిపూలు. 10-00 సినిమా: కితకితలు.

HBO — **ఉదయం:** 06-00 ఆల్మోస్ట్ హీరోస్, 07-21 10,000 బీసీ, 09-20 ద గాడ్‌ఫాదర్, **మధ్యాహ్నం:** 12-29 ద హ్యాంగోవర్ పార్ట్-2, 2-15 ట్యాక్సీ 4, **సాయంత్రం:** 04-15 ద డార్క్ నైట్ రైజెస్, **రాత్రి:** 07-16 ఫైనల్ డెస్టినేషన్ 5, 9-00 టీనేజ్ మ్యూటెంట్ నింజ టర్టిల్స్: ఔట్ ఆఫ్ ది షాడోస్, 11-03 పారానార్మల్ ఆక్టివిటి 4.

ETV అన్నదాతలో... రేపు ఉదయం 6.30 గం.లకు
1. పత్తిలో గులాబీరంగు పురుగు - సమగ్ర నివారణ
2. దక్షిణ మండలంలో సాగు చేసుకోదగ్గ ప్రత్యామ్నాయ పంటలు
3. డ్రమ్‌సీడర్ యంత్రంతో వరి నాట్లు, కలుపు నివారణ పద్ధతులు

ఉచిత హెల్ప్‌లైన్ నెం.1800-425-4085కు ఉ.10-11 గం.ల మధ్య ఫోన్ చేయవచ్చు

రైతేరాజు

ETV ఆంధ్రప్రదేశ్ జైకిసాన్‌లో... నేటి సాయంత్రం 6.30 గంటలకు
1. ప్రకాశం పశ్చిమ ప్రాంతంలో వర్షాలు- నిండిన చెక్‌డ్యాములు
2. కొబ్బరికి గిరాకీ- ఊరట పొందుతున్న గోదావరి జిల్లాల రైతులు

జైకిసాన్ కార్యక్రమాన్ని www.youtube.com/etv2jaikisan ద్వారా కూడా వీక్షించవచ్చు.

యాంత్రీకరణ తోనే గిట్టుబాటు సాగు

పనులకు వినియోగించే పశుసంపద తరిగిపోవడం, కూలీల కొరత ఏర్పడటంతో వ్యవసాయం పెనుభారంగా మారింది. ఈ పరిస్థితుల్లో వ్యవసాయాన్ని యంత్రాలతో చేయక తప్పని పరిస్థితులు ఏర్పడ్డాయి. యంత్రాలు రైతుల శ్రమను, సాగు ఖర్చును 30 నుంచి 60 శాతం వరకు తగ్గించే అవకాశాలున్నాయి. కనుక వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చాలంటే యాంత్రీకరణ అవసరమని చిత్తూరు రైతు శిక్షణ కేంద్రం సహాయ సంచాలకులు భాస్కరయ్య అన్నారు.

యంత్ర పరికరాలు: నేల దున్నటానికి కల్టివేటరు, రోటోవేటరు, విత్తనం వేయడానికి సీడ్‌డ్రిల్లర్, ప్లాంటర్, అంతరకృషి కోసం పవర్‌వీడర్, సస్యరక్షణ కోసం చిన్న స్ప్రేయర్లు, పవర్‌స్ప్రేయర్, పంట కోత యంత్రాలు, మల్టీ క్రాప్ క్రషర్, వరికోత యంత్రం తదితర అధునాతన యంత్రాలతో పాటు నీటి సరఫరా కోసం స్ప్రింక్లర్లు, జల ఫిరంగులు, బిందు సేద్య పరికరాలు అందుబాటులో ఉన్నాయి. ఈ పరికరాలన్నింటిని ట్రాక్టర్లకు అనుసంధానం చేసుకుని ఉపయోగించుకోవచ్చు. వ్యవసాయ శాఖ యాంత్రీకరణ పథకం కింద పెద్ద ఎత్తున రాయితీపై యాంత్రీకరణ ఉపకరణాలను అందచేస్తున్నది. వ్యవసాయాధికారులను సంప్రదించి రాయితీ



యంత్రంతో వరి నాటుతున్న రైతు

ధరలకు రైతులు కొనుగోలు చేసుకోవచ్చు. రాయితీపై జల ఫిరంగులు, స్ప్రింక్లర్లు, బిందు సేద్యం పరికరాలను ఆయా మండలాల్లోని సూక్ష్మ నీటిపారుదల పథకం ఏరియా అధికారులు, డ్రిప్ కంపెనీల ప్రతినిధులను సంప్రదించి దరఖాస్తు చేసుకుంటే నిబంధనల ప్రకారం పంపిణీ చేస్తారు. సాగులో యాంత్రీకరణ పద్ధతులను అవలంభిస్తే వ్యవసాయ రంగం లాభాల బాట పట్టే అవకాశం ఉంది. ఇందుకు అవసరమైన ఆచరణాత్మక ప్రణాళికలు రైతులకు ఎంతో అవసరం.

–న్యూస్‌టుడే, చిత్తూరు (వ్యవసాయం)

సజ్జ పంటలో సస్యరక్షణ

జొన్న తర్వాత రైతులు అధికంగా పండించే పంట సజ్జ. ఇందులో మంచి పోషకాలు ఉంటాయి. ప్రస్తుతం పంటల సాగు మొదలై నెలన్నరకు పైగా అవుతుందని, సస్యరక్షణ చర్యలు చేపట్టకపోతే దిగుబడి తగ్గే ప్రమాదం ఉందని, మండల వ్యవసాయాధికారి షేక్షావలి తెలిపారు.

పచ్చకంకి లేదా వెర్రికంకి తెగులు: తెగులు సోకిన మొక్క కాండంపై పూర్తిగా లేదా అసంపూర్తిగా ఆకులుగా మారిన పుష్పగుచ్ఛం ఏర్పడుతుంది. తెగులు లక్షణాలు మొదట లేత మొక్కలపై, 3-4 ఆకులు వేసే దశలో కనిపిస్తాయి. తెగులు సోకిన మొక్కలు పసుపురంగు లోకి మారుతాయి. గాలిలో తేమ అధికంగా ఉంటే ఆకుల అడుగుభాగంలో తెల్లని బూజు పెరుగుదల కనిపిస్తుంది. తెగులు తీవ్రదశలో మొక్కలు గిడసబారి 30 రోజులు లోపు చనిపోతాయి. తెగులు సోకిన మొక్కలో కంకులు పూర్తిగా లేదా పాక్షికంగా ఆకుపచ్చని ఆకులుగా మారిపోతాయి. దీని నివారణకు కిలో విత్తనానికి 6 గ్రా. ఆప్రాన్ ఎస్.డి 35 మందుతో విత్తనశుద్ధి చేసుకోవాలి. తెగులు సోకిన మొక్కలను ఏరి కాల్చివేయాలి. విత్తిన 21 రోజులకు తెగులు సోకే అవకాశం ఉంటుంది. తెగులు సోకిన మొక్కలు 5 శాతం మించి ఉంటే రిడోమిల్ (25డబ్లూపీ) లీటరు నీటికి 1 గ్రా. వంతున కలిపి పైరుపై పిచికారి చేయాలి.

తేనెబంక తెగులు: తెగులు సోకిన కంకి నుంచి గులాబి లేదా ఎర్రరంగుగా ఉన్న తేనె వంటి చిక్కటి ద్రవం బొట్లు బొట్లుగా కారుతుంది. ఈ ద్రవంతో శిలీంధ్ర బీజాలు ఏర్పడతాయి. మొక్కలు పుష్పించే దశలో మబ్బుతో కూడిన ఆకాశం, వర్షపు తుంపరలు, వాతావరణం చల్లగా ఉండటంతో ఈ తెగులు వ్యాప్తికి దోహదం చేస్తుంది. దీని నివారణకు విత్తనాలను లీటరు నీటికి 20 గ్రా. ఉప్పు కలిపిన నీటి ద్రావణంలో శుద్ధి చేసి, ఆరనిచ్చి కిలో విత్తనానికి 3 గ్రా. థైరమ్ మందు కలిపి విత్తన శుద్ధి చేయాలి. పైరు పూతదశలో మాంకోజబ్ 2.5 గ్రా. లేదా కార్బండిజిమ్ 1 గ్రా. లీటరు నీటికి కలిపి వారం వ్యవధితో



వెర్రికంకి తెగులు సోకిన మొక్క

రెండుసార్లు పిచికారీ చేయాలి.

✦ తేలిక నేలల్లో చెదల నివారణకు ఎకరాకు 8 కిలోల 2 శాతం మిథైల్‌పెరాథియాన్ పొడిని దుక్కిలో వేసి కలియదున్నాలి. లేత మొక్క దశలో మిడతల నుంచి పంటను కాపాడటానికి 5 శాతం కార్బరిల్ పొడి లేదా 2 శాతం మిథైల్‌పెరాథియాన్ పొడిని ఎకరాకు 8-10 కిలోలు చొప్పున చల్లాలి.

–న్యూస్‌టుడే, హాలహర్వి.




వైద్యులు వేణుగోపాలరావు, నీలం దేశాయిలకు ధన్వంతరి అవార్డుల ప్రదానం



సదస్సుకు హాజరైన వైద్యులు

పేదలకు మరింత చేరువగా సత్యసాయి వైద్యసేవలు

పుట్టపర్తి, న్యూస్‌టుడే: నిస్వార్థంతో నిరుపేదలకు సేవలందించి ప్రాణం పోసే వైద్యులు దైవానికి ప్రతి రూపమని, మహోన్నతమైన వైద్యసేవలను మరింత విస్తృతం చేయాలని పలువురు వక్తలు పిలుపునిచ్చారు. ప్రశాంతినిలయంలో సత్యసాయి జాతీయ వైద్య సమ్మేళన సదస్సు ఆదివారం ముగిసింది. రెండు రోజుల పాటు జరిగిన సదస్సులో సత్యసాయి ఉచిత వైద్యసేవల విస్తృతి, కార్యాచరణపై వైద్యబృందానికి దిశా నిర్దేశం చేశారు. ఈ సదస్సులో జాతీయ సత్యసాయి సేవాసంస్థల అధ్యక్షుడు నిమీష్‌పాండే మాట్లాడుతూ సత్యసాయి బృహత్తర సంకల్పంతో ప్రారంభించిన వైద్యసేవలను మరింత సమర్థవంతంగా ముందుకు తీసుకు వెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతి నిరుపేద ఇంటి చెంతకు సత్యసాయి వైద్యం చేరాలన్నదే మనందరి లక్ష్యసాధన కావాలన్నారు. కార్యసాధనను సమర్థంగా నిర్వహించేందుకు ప్రత్యేక ప్రణాళికలు రూపొందిస్తామన్నారు. ఇందుకు ప్రత్యేక వైద్యబృందం ఏర్పాటు చేస్తామన్నారు. రోగులకు ప్రేమతో వైద్య సేవలందిస్తే తప్పక దైవకృపను పొందుతారన్నారు. సత్యసాయి సామాజిక సేవలకు పెద్దపీట వేశారని, సోషియో కేర్, మెడికల్ ఎడ్యుకేర్‌కు ప్రాధాన్యం కల్పించారన్నారు. పవిత్రమైన ప్రేమతోనే సేవా కార్యక్రమాల నిర్వహణ కొనసాగుతుందన్నారు. అందరిని ప్రేమించు, అందరిని సేవించు అన్నదే సేవలన్నింటికి ప్రేరణ అని తెలియజేశారు. ట్రస్టు సభ్యుడు డాక్టర్ మోహన్ మాట్లాడుతూ సత్యసాయి ఆధ్యాత్మిక బోధనలు, సందేశాలు కోట్లాది మంది భక్తుల మదిలో నిక్షిప్తమై ఉన్నాయన్నారు. నిరుపేదలకు సేవలందించడానికి వారం, నెలకోసారి అంటూ ప్రత్యేకత అవసరం లేదని, సమయం ఉన్నపుడు వైద్య సేవలందిస్తే దైవానుగ్రహం పొందుతారన్నారు. ట్రస్టు సభ్యుడు ప్రసాదరావు మాట్లాడుతూ సేవలపై దృష్టి సారించడం దైవసంకల్పంతోనే సాధ్యమవుతుందన్నారు. సత్యసాయి మానవాళికి అందించిన సందేశంలో మీరు దైవం వైపు ఒక అడుగు వేస్తే, తొమ్మిది అడుగులు మీ వైపు ఉంటాయన్నారు. వైద్యులు బృంద చర్చలు నిర్వహించి, పలు అంశాలపై తీర్మానాలు చేశారు. సదస్సులో అన్నా క్యాన్సర్ ఆసుపత్రి వైద్య బృందం రచించిన అవతార్ అనే పుస్తకాన్ని ట్రస్టుసభ్యులు ఆర్.జె.రత్నాకర్, వైద్యులు ఆవిష్కరించారు. వైద్యసేవలందించిన అఖిల భారత వైద్యవిజ్ఞాన సంస్థల మాజీ డైరెక్టర్ వేణుగోపాలరావు, ప్రశాంతిగ్రామ్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి హృద్రోగ నిపుణులు నీలం దేశాయితో పాటు 40 వైద్యులకు ట్రస్టు సభ్యులు రత్నాకర్, మోహన్, ప్రసాదరావు, రత్నాకర్ సతీమణి హిమవాహిని చేతుల మీదుగా సత్యసాయి ధన్వంతరి అవార్డులను ప్రదానం చేశారు. వేలాది మంది వైద్యులు, పారామెడికల్ సిబ్బంది సత్యసాయి మహా సమాధిని దర్శించుకున్నారు.

టీటీతో జిల్లాకు జాతీయ ఖ్యాతి



టీటీ టేబుల్ ప్రారంభిస్తున్న ఎస్పీ అశోక్‌కుమార్

అనంతపురం క్రీడలు, న్యూస్‌టుడే: టేబుల్ టెన్నిస్ క్రీడాకారులు చదువులో కూడా మేటిగా రాణిస్తున్నట్లు అనేక అధ్యయనాల్లో తేలిందని ఎస్పీ అశోక్‌కుమార్ తెలిపారు. విద్యార్థి దశ నుంచే క్రీడల్లో ప్రవేశిస్తే పరిపూర్ణ వికాసంతో పాటు అనేక ప్రయోజనాలు ఒనగూరుతాయని ఆయన పేర్కొన్నారు. ఆదివారం అనంతపురం క్లబ్‌లో నూతన టీటీ టేబుళ్ల ప్రారంభానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. విభజన ఫలితంగా మన రాష్ట్ర క్రీడారంగం ఒక్కసారిగా దిక్కుతోచని స్థితికి చేరింది. దీన్ని ఒక సవాల్‌గా తీసుకుని రాష్ట్ర ప్రభుత్వం కూడా అనేక సదుపాయాల కల్పనకు శ్రీకారం చుట్టిందని వివరించారు. జిల్లా క్రీడాకారులు కూడా అందిన ప్రోత్సాహాన్ని సద్వినియోగం చేసుకుని అంతర్జాతీయ గడప తొక్కాలని పిలుపునిచ్చారు. ఆర్డీటీ, అనంతపురం క్లబ్, సప్తగిరి కర్పూర పరిశ్రమ, ఇతర దాతల సహకారంలో జిల్లాలో టీటీ రంగం ఎంతో ప్రగతి సాధించడం గర్వకారణమన్నారు. టీటీ క్రీడాకారులకు ఇద్దరికి క్రీడల కోటా కింద వైద్యసీట్లు కూడా లభించడం ఆనందంగా ఉందన్నారు. అనంతపురం క్లబ్ కార్యదర్శి గాంధీరెడ్డి మాట్లాడుతూ ఏ స్థాయి టేబుల్ టెన్నిస్ పోటీలు జరిగినా క్లబ్ తరపున చేతనైన సాయం అందించడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. జిల్లాలో టీటీ క్రీడకు ఊపిరిపోసిన ఘనత డాక్టర్ అక్బర్‌కే దక్కుతుందని అన్నారు. సప్తగిరి కర్పూర పరిశ్రమ జీఎం హనీఫ్ మాట్లాడుతూ జిల్లాలో జరిగే రాష్ట్రస్థాయి టీటీ పోటీలకు ఏటా ఆర్థిక సాయం చేస్తున్నామని తెలిపారు. టీటీ సంఘ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ అక్బర్‌సాహెబ్ మాట్లాడుతూ గత 19 ఏళ్ల నుంచి వరుసగా ర్యాంకింగ్ లేదా ఛాంపియన్‌షిప్ పోటీలకు జిల్లా ఆతిథ్యం ఇస్తోందని గుర్తుచేశారు. వచ్చే నెల 21 నుంచి 24 వరకు మరోసారి టీటీ రాష్ట్రస్థాయి ఛాంపియన్‌షిప్ పోటీలు నిర్వహించనున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో టీటీ సంఘ ఉపాధ్యక్షుడు మురళీధర్‌రావు, కార్యదర్శి కేశవరెడ్డి, అనంతపురం క్లబ్ సంయుక్త కార్యదర్శులు లక్ష్మన్న, రాజశేఖర్‌రెడ్డి, ఈసీ సభ్యులు సుంకిరెడ్డి, అగిశం రంగనాథ్, కొండారెడ్డి, రామప్ప రమేష్, విశ్రాంత ఎస్పీలు రజాక్, సత్యనారాయణ, ఇతర సభ్యులు పాల్గొన్నారు. అనంతరం రెండు టీటీ టేబుళ్లను ఎస్పీ అశోక్‌కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా అనంతపురం క్లబ్ తరపున ఎస్పీ అశోక్‌కుమార్‌ను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి గాంధీరెడ్డి, టీటీ సంఘ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ అక్బర్‌సాహెబ్, ఇతర ఈసీ సభ్యులు పాల్గొన్నారు. అనంతపురం క్లబ్‌కు అధ్యక్షుడిగా కలెక్టర్, ఉపాధ్యక్షుడిగా ఎస్పీ వ్యవహరిస్తారు.

సాధించాలనే తపన ఉండాలి

తాడిపత్రి పట్టణం, న్యూస్‌టుడే: నిర్దేశించుకున్న లక్ష్యాన్ని సాధించాలనే తపన ప్రతి ఒక్కరిలో ఉండాలని కళాతపస్వి, దాదాపాల్కే అవార్డు గ్రహీత, సినీ దర్శకుడు కాశీ విశ్వనాథ్ అన్నారు. ఆదివారం తాడిపత్రి మెయిన్ బజార్‌లోని ఓ ఫంక్షన్ హాల్‌లో జరిగిన స్నేహభారతి సంగీత శిక్షణాలయం వార్షికోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. శిక్షణాలయ నిర్వాహకులు ఆయనను సన్మానించారు. విశ్వనాథ్ మాట్లాడుతూ.. పాశ్చాత్య సంస్కృతికి అలవాటు పడి తెలుగు సంప్రదాయాలను మరువొద్దని అన్నారు. అనంతరం ఎమ్మెల్యే జేసీ ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ తెలుగు ప్రజలు గర్వపడేలా సినిమాలు తీసి తెలుగు చిత్రసీమకు సేవలందించిన గొప్ప వ్యక్తి విశ్వానాథ్ అని ఆయన కొనియాడారు. పట్టణంలోని బుగ్గరామలింగేశ్వర స్వామి దేవాలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నృత్య పోటీలు, సాయంత్రం పాటల పోటీలు నిర్వహించారు. ప్రతిభ కబనిర్చిన కళాకారులకు ఆయన బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో పురపాలక కమిషనర్ శివరామకృష్ణ, ఛైర్‌పర్సన్ వెంకటలక్ష్మి, వేలూరి రాజశేఖర్‌నాయుడు, నిర్వాహకులు మహేష్‌స్వామి, గంగాధర్, రఘురాం తదితరులు పాల్గొన్నారు.



ఆలయంలోకి విశ్వనాథ్‌కు స్వాగతం



పురుషుల జట్టుకు బహుమతి అందిస్తున్న భాజపా నాయకులు



ట్రోఫీ అందుకుంటున్న ఎస్.ఎస్.బి.ఎన్.మహిళా జట్టు

క్రీడలతో నూతనోత్సాహం

అనంతపురం (అరవిందనగర్) న్యూస్‌టుడే: క్రీడలు మానసిక ఉత్తేజాన్ని కలిగిస్తాయని భారతీయ జనతాపార్టీ జిల్లా అధ్యక్షుడు అంకాల్‌రెడ్డి పేర్కొన్నారు. నగరంలోని క్రీడా ప్రాధికార స్టేడియంలో రెండు రోజులపాటు జరిగిన జిల్లా స్థాయి కబడ్డీ పోటీలు ఆదివారం ముగిశాయి. ఈ సందర్భంగా భాజపా నాయకులు విజేతలకు బహుమతులు అందజేశారు. క్విట్ ఇండియా ఉద్యమం 75 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భాన్ని పురస్కరించుకుని ఖేలో భారత్‌లో భాగంగా యువమోర్చా కబడ్డీ పోటీలను నిర్వహించడం, ఎక్కువ జట్లు ఉల్లాసంగా పాల్గొనడం హర్షణీయమని అంకాల్‌రెడ్డి అన్నారు. భవిష్యత్తులో మరిన్ని క్రీడా పోటీలను నిర్వహించాలని సూచించారు. వచ్చే ఏడాది కూడా ఇలాగే క్రీడా పోటీలను నిర్వహిస్తామని యువమోర్చా జిల్లా అధ్యక్షుడు హరీష్‌రెడ్డి పేర్కొన్నారు. కార్యక్రమంలో కేంద్ర సెన్సార్ బోర్డు సభ్యుడు శ్రీనివాసులు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ప్రతాపరెడ్డి, దేవిరెడ్డి లక్ష్మీదేవి, మల్లీశ్వరి, యువమోర్చా జిల్లా అధ్యక్షుడు హరీష్‌రెడ్డి, నగర అధ్యక్షుడు అశోక్‌రెడ్డి, ఓబులేసు, సయ్యద్‌బాబా , నగర అధ్యక్షుడు శ్రీనివాసులు పాల్గొన్నారు.

విజేతలు వీరే....: ఈ జిల్లా స్థాయి కబడ్డీ పోటీలకు వివిధ పాఠశాలలు, కళాశాలల నుంచి అనూహ్య స్పందన లభించింది. మొత్తం 46 జట్లు పాల్గొన్నాయి. పురుషుల విభాగంలో గుంతకల్లు పాఠశాల జట్టు, మహిళల్లో నగరంలోని ఎస్ఎస్‌బీఎన్ కళాశాల జట్టు విజేతలుగా నిలిచాయి. పురుషుల్లో ఎస్‌కేయూ జట్టు ద్వితీయ, ఎస్ఎస్‌బీఎన్ జట్టుకు తృతీయ బహుమతి లభించింది. మహిళల్లో ఆర్డీటీ పాఠశాల జట్టు ద్వితీయ, గుంతకల్లు ఎస్‌కేపీ పాఠశాల జట్టు తృతీయ స్థానం పొందాయి. విజేతలకు ప్రశంసా పత్రాలు, నగదు ప్రోత్సాహకాలను భాజపా నాయకులు అందజేశారు.